# ఎనిమిది మంది ఐపీఎస్‌ల బదిలీ



**హైదరాబాద్ జూలై 1(నిఘా న్యూస్):** తెలంగాణలో ఎనిమిది మంది ఐపిఎస్ అధికారులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిని బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ *మిగతా2లో..*


కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : మంగళవారం, 2 జూలై 2024

సంపుటి: 14, సంచిక: 88, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కవితకు హైకోర్టులో చుక్కెదురు

సుప్రీంను ఆశ్రయించే యోచనలో లాయర్లు




02

# హోం మంత్రిగా సీతక్క..!

త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఖాయం

మంత్రుల శాఖలు మారే అవకాశం

జోస్యం చెప్పిన మంత్రి దామోదర రాజనర్సింహ



*హైదరాబాద్ జూలై 1(నిఘా న్యూస్):* సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని రావడంతో పాటు, గవర్నర్ రాధాకృష్ణన్‌కు కలిసి చర్చించడంతో మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు ఊంపదుకున్నాయి. ఇటీవలే మైకమాండ్ వద్ద మంత్రివర్గ విస్తరణపై చర్చించినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో త్వరలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆయన సోమవారం విలేడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. పలువురి మంత్రులశాఖలు సైతం మారే అవకాశాలున్నాయన్నారు. సీతక్కకు హెూంమంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందన్నారు. రాజగోపాల్‌రెడ్డి, దానం నాగేందర్, నిజామాబాద్ నుంచి ఒకరికి మంత్రివర్గంలో స్థానం లభించే అవకాశం ఉందన్నారు. రాజకీయాలు పరిస్థితులను బట్టి మారుతుంటాయన్నారు. 2018 ఎన్నిలకు ముందు ప్యారాషూట్లకు టికెట్లు లేవని రాహుల్ గాంధీ చెప్పారని.. కానీ పరిస్థితుల దృష్ట్యా టికెట్ల కేటాయింపు జరిగిందన్నారు. త్వరలో వైద్యశాఖలో ప్రక్షాళన, సంస్కరణలు తీసుకువస్తామన్నారు. వైద్యశాఖలో రెండే విభాగాలు ఉండాలన్నారు. ఇందులో ఒకటి అడ్మినిస్ట్రేషన్,రెండు ఎడ్యుకేషన్ అన్నారు.


# గవర్నర్‌తో రేవంత్ భేటీ

కేబినేట్ విస్తరణ, అసెంబ్లీ సమావేశాలపై ఊహాగానాలు



*హైదరాబాద్ జూలై 1(నిఘా న్యూస్):* రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ సోమవారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరారయిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు. రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 *మిగతా2లో..*

# బిజెపి... హిందువులకు వ్యతిరేకం



### హిందువులను హింసా వాదులుగా పేర్కొనడం ఆమోదనీయం కాదన్న మోడీ

హిందుత్వం పేరుతో దేశ ప్రజలను భయపెడుతున్న బిజెపి

అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా పరామర్శించని ప్రధాని

లోక్ సభలో శివుడి ఫోటోను ప్రదర్శించిన రాహుల్

నోట్ల రద్దు, జిఎస్టీతో దేశం అతలాకుతలమైంది

నీట్ పరీక్షలో అవతవకలపై ఎందుకు చర్చించరు

దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరోణకు కృషి చేసింది

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం

లిఅధికార బిజెపిని ఏకి పారేసిన విపక్షనేత రాహుల్

**దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు**

**న్యూఢిల్లీ జూలై1 (నిఘా న్యూస్):** లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై రచ్చ రాజుకుంది. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంతోనే బీజేపీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. శివుడి నుంచి తాను ప్రేరణ పొందానని , శివుడి ఫోటోను రాహుల్ గాంధీ లోక్‌సభలో చూపించారు. అయితే స్పీకర్ అభ్యంతరం తెలిపారు. శివుడి ఫోటోను చూపిస్తే తప్పవుతుందా..? అని రాహుల్ ప్రశ్నించారు. శివుడు శాంతికి ప్రతీక, హింసకు వ్యతిరేకమని బీజేపీ హిందువులకు వ్యతిరేకమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్. భగవాన్ శివుడి నుంచి తాను ప్రేరణ పొందినట్టు తెలిపారు. దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని, తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ సభలో కొన్ని ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారకులైన వారికి.. అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని *మిగతా2లో..*



## నా గళం నొక్కేసిన బిజెపి

నాగొంతు నొక్కాలని చూసిన వారి గొంతును ప్రజలు నొక్కారు

లోక్‌సభలో టిఎంసి ఎంపీ మహువా మోయిత్ర

క్యాష్ ఫర్ క్యూరి ఆరోపణలతో బహిష్కృతురాలైన టిఎంసి ఎంపీ



**న్యూఢిల్లీ జూలై 1(నిఘా న్యూస్):** క్యాష్ ఫర్ క్యూరి ఆరోపణలు' కింద 17వ లోక్ సభ నుంచి బహిష్కృతు రాలైన టిఎంసి ఎంపీ మహువా మోయిత్ర లోక్ సభలో బిజెపిపై విరుచుకుపడ్డరు. మొన్నటి ఎన్నికల్లో ఆమె విజయం సాధించారు. నా గళం నొక్కేసినందుకు బిజెపికి మంచి శాస్తే జరిగింది' అన్నారు. 'ఇదివరలో నేను మాట్లాడటానికి లేచినప్పుడు నన్ను మాట్లాడనివ్వలేదు. అధికార పార్టీ ఓ ఎంపీ *మిగతా2లో..*



## జగిత్యాల ఎమ్మెల్యే ఓ గడ్డి పోచ

సంజయ్ వీడడంతో జగిత్యాలకు శని వదిలింది

ఎంగిలిమెతుకుల కోసం సంజయ్ ఎగిరి పోయిండు

జగిత్యాల ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్

02

## పరదాల సీఎంను కాను... నేను ప్రజల ముఖ్యమంత్రిని

మళ్లీ 1995 నాటి సిఎంను చూస్తారు

తనతో పాటు అధికారులు కూడా పరుగెత్తాల్సిందే

లేనిపక్షంలో ఒక్క షాక్ పెడితే అందరూ సెట్ అయిపోతారు

లోకేశ్, చంద్రబాబు మధ్య సరదా సంభాషణ

పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు

02



## అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు

హైదరాబాద్‌లో కేసుల నమోదు షురూ




*హైదరాబాద్ జూలై 1(నిఘా న్యూస్):* కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. అలా వచ్చాయో లేదో ఈ చట్టాల కింద కేసులు నమోదవుతున్నాయి. కొత్త చట్టలు అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే కేసులు నమోదవుతున్నాయి. అంటే ప్రజలు ఏమేరకు చట్ట వ్యతిరేకకలాపాలకు పాల్పడుతున్నారో అర్ధమవుతుంది. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కేసు నమోదైంది. నెంబర్ ప్లేట్ లేకుండా నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడిపై కొత్త *మిగతా2లో..*

## పెన్షన్ల పంపిణీలో... లంచం తీసుకున్న వాలంటీర్లు

ఒక్కొక్కరి నుండి మూడు వందలు వసూలు చేశారు


చంద్రబాబు అనుభవమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

ప్రేమగా ఉంటున్నానని అలుసుగా తీసుకోవద్దు

జనసేన వీర మహిళలతో పవన్ ఆత్మీయ సమావేశం



**పిఠాపురం జూలై 1(నిఘా న్యూస్):** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా ఉంటామని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పొట్టి *మిగతా2లో..*



## విద్యుత్ బిల్లుల చెల్లింపులో... ఫోన్ పే, పేటీఎం చెల్లింపులకు నో

వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోనే బిల్లుల చెల్లింపులు

*హైదరాబాద్ జూలై 1(నిఘా న్యూస్):* ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఉపయోగించి విద్యుత్ బిల్లులు చెల్లించడం ఇకముందు కుదరదు. ఇలాంటి చెల్లింపులకు విద్యుత్ *మిగతా2లో..*

## బిఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి

అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు


నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం పదవీ ప్రమాణ స్వీకారం

02



## తవ్వుతున్న కొద్ది... తప్పులు అప్పులే కనబడుతున్నాయి

పెనుమాకలో పెన్షన్ల పంపిణీ చేపట్టిన చంద్రబాబు



*అమరావతి జూలై 1(నిఘా న్యూస్):* ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగుపడిందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. సోమవారం ఉదయమే ఆన నేరుగా పెన్షన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం *మిగతా2లో..*

# బిజెపి... హిందువులకు వ్యతిరేకం

(మొదటిపేజీ తరువాయి)

మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు. ప్రొఫెషనల్ పరీక్ష అయిన 'నీట్'ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 700 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం.. జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా.. ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటని విపక్షనేత రాహుల్ ప్రశ్నించారు. హిందుత్వ పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మణిపూర్ ఎందుకు



వెళ్లలేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతుందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తాను దేవుడితో నేరుగా మాట్లాడతానని మోదీ చెప్పారు.. నోట్ల రద్దు చేయాలని దేవుడే మోదీకి చెప్పి ఉంటారంటూ రాహుల్ పేర్కొన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సర్వనాశనం చేశారని.. ఉద్యోగాలు లేక యువత అల్లాడుతోందన్నారు. అగ్నివీర్ పథకంపై తీవ్ర విమర్శలు చేశారు. అగ్నివీర్ జవాన్లు యుద్ధంలో చనిపోతే అమర జవాన్ హోదా లభించదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ సారి గుజరాత్ లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, రాసి పెట్టుకోండంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రైతులను పట్టించుకోలేదని 700 మంది చనిపోయారని తెలిపారు. అయోధ్యలో భూముల్ని లాక్కొని విమానాశ్రయం నిర్మించారంటూ ఆరోపించారు. అయోధ్య బీజేపీ సొత్తు కాదని, ఇదే అంశాన్ని ప్రజలు ఎన్నికల్లో ప్రూవ్ చేసారని అన్నారు. అయోధ్యలో ప్రజల్ని మందిరం దగ్గరకు కూడా రానివ్వలేదని మండిపడ్డారు. అయోధ్య ఓపెనింగ్ కి కార్పొరేట్ పెద్దలను మాత్రమే ఆహ్వానించారని అన్నారు.అక్కడ అంబానీ, అదానీలు మాత్రమే ఉన్నారని అన్నారు. రామజన్మ భూమి బీజేపీకి మాత్రమే సొంతం కాదని ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. మోడీ వారణాసిలో బతికి బయటపడ్డారని అన్నారు. హిందూ సమాజం అంటే బీజేపీ, ఆర్ఎస్సెస్ మాత్రమే కాదని అన్నారు. హిందూ సమాజం అంటే ఒక్క మోడీనే కాదని, సభలో ఉన్నవారు, బయట ఉన్నవారంతా హిందువులే అని అన్నారు. కాగా.. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. తన మైక్‌ను ఎందుకు కట్ చేస్తున్నారని రాహుల్ ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ , అమిత్‌షా మండిపడ్డారు. దేశ ప్రజలను ఎమర్జెన్సీ పేరుతో జైల్లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు అమిత్‌షా. సిక్కుల ఊచకోతను మర్చిపోయారా అని రాహుల్‌ను ప్రశ్నించారు. రాహుల్ తన వ్యాఖ్యలకు దేశ ప్రజలకు హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు.

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు అభ్యంతరం తెలిపారు. రాహుల్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ దూబే స్పీకర్ ను కోరారు.

## విద్యుత్ బిల్లుల చెల్లింపులో... ఫోన్ పే, పేటీఎం చెల్లింపులకు నో

(మొదటిపేజీ తరువాయి)

సంస్థ అనుమతిని నిరాకరించింది. వీటితో ఈ నెల నుంచి విద్యుత్ బిల్లుల చెల్లింపులు చేయడం సాధ్యపడదు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపుల తరహాలోనే ఆయా యాప్స్ ఈ సేవలనూ నిలిపి వేసారు. ఈ నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తమ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోనే బిల్లుల చెల్లింపులు చేయాలని వినియోగదారులకు సూచించింది. ఆర్‌బీఐ మార్గదర్శకాలను అనుసరించి జులై 1 నుంచి ఆయా చెల్లింపు సంస్థలు విద్యుత్ బిల్లులు చెల్లింపులను నిలిపివేశాయని ఎక్స్ ద్వారా తెలిపింది. ఒక్క దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థే కాదు.. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర డిస్కమ్‌లదీ అదే పరిస్థితి. ఈ క్రమంలో వీటి ద్వారా బిల్లులు చెల్లించాలని ప్రయత్నించి నప్పుడు భారత్ బిల్లు పేమెంట్ సిస్టమ్‌కు రిజిస్టర్ కాలేదని చూపిస్తోంది. దీనివల్ల పెద్ద సంఖ్యలో వినియోగదారులపై ప్రభావం పడనుంది. దీంతో ఆయా విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలోని వినియోగదారులు డిస్కమ్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌ను ఆశ్రయించాల్సిందే. బిల్లు చెల్లింపుల్లో సమర్థత, భద్రతకు పెద్ద పీట వేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. బిల్లు చెల్లింపులన్నీ భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ ద్వారానే జరగాలని నిర్దేశించింది. జులై 1 నుంచి కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. దీనిలో భాగంగా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌ను బిల్లర్లు ఎనేబుల్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రైవేటు బ్యాంకులకు సంబంధించి హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకులు ఈ పేమెంట్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేసుకోలేదు. దీంతో ఫోన్ పే, క్రెడ్ వంటి కంపెనీలు కస్టమర్ల క్రెడిట్ కార్డుల బిల్లులను ప్రాసెస్ చేయలేవు. దీనివల్ల ఆయా యాప్స్‌లో క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపు వీలు పడదు. ఇప్పుడు విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలోనూ అదే జరిగింది.

## బిఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి



**నల్లగొండ జూలై 1(నిఘా న్యూస్):** ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలంలో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును కూల్చివేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఇండ్లు కట్టుకుంటే అధికారులు ఊరుకోరని, బీఆర్ఎస్ ఆఫీసు విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. దాదాపు రెండు కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేసి పార్టీ ఆఫీసు నిర్మించారని అన్నారు. ఇప్పటికే రెండు నోటీసులు ఇచ్చినట్టు మున్సిపల్ కమిషనర్ తెలుపగా.. దానిని వెంటనే కూల్చివేయాలని అన్నారు. మంత్రిగా తాను ఆదేశాలు జారీ చేస్తున్నానని చెప్పారు. ఆగస్టు 15లోపు 32 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేస్తున్నామన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పు ఉండి కూడా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేయడానికి ముందుకు వెళ్తున్నారని చెప్పారు. పైసా పైస పోగు చూసి రైతులకు సహాయం చేస్తున్నామన్నారు. యావత్ తెలంగాణ రైతులకు అండగా ఉంటామని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన రైతు రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం కలగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, అందుకు రైతు రుణమాఫీ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. నాగార్జునసాగర్, ఏఎంఆర్పీ ప్రాజెక్టు ల కింద లక్షల మంది రైతులు బత్తాయి రైతులు ఉన్న జిల్లాగా నల్గొండ జిల్లాకు పేరున్నదన్నారు.

## అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు

(మొదటిపేజీ తరువాయి)

చట్టంకింద కేసు నమోదు చేశారు. సెక్షన్ 281 బీఎన్ఎస్, ఎంవీ యాక్ట్ కింద పోలీసులు ఎఫ్ఐఆర్‌ను డిజిటల్ గా నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చార్మినార్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు వెళుతున్న నెంబర్ ప్లేట్ లేని వాహనాన్ని గుర్తించారు. వీరిలో ఒకరు గిల్ వర్కర్ కాగా మరొకరు హోటల్ వర్కర్ వీరు ఇంటికివెళుతున్నారు. బీఎన్ఎస్ చట్టం కింద నోటీసులు జారీ చేశామని విచారణ జరుగుతుందని తెలిపారు. ఇంకా సైబరాబాద్ పరిధిలోని జగద్గిరిగుట్టలో 194 సెక్షన్ కింద రెండు ఆత్మహత్యలు కేసులు నమోదు చేశారు. ఇవి గతంలో 174 సెక్షన్ పరిధిలోకి వస్తాయి.

## తప్పుతున్న కొద్దీ... తప్పులు అప్పులే కనబడుతున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్దిదారులతో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో మొదటగా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. అందరి ఆశీస్సులతో నాలుగోసారి సిఎంగా ప్రమాణం చేశానన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపులో మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం అని ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారనీ, ఆయన స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతామన్నారు. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తామన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తన ఆలోచన అన్నారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలు చేశామని, వారికి చేయూతనివ్వడం సమాజం బాధ్యత. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు, అధికారులు సచివాలయ సిబ్బందితో పింఛన్ల పింపిణీ తమ వల్ల కాదన్నారు. పంపిణీ చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని వారికి ఆనాడే చెప్పానన్నారు. నేడు 1.25 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ జరుగుతోందన్నారు. దీనికి వాలంటీర్ల సహాయం కూడా తీసుకోవాలని చెప్పామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే రోజు ఐదు సంతకాలు పెట్టానన్నారు. మొదటిది మెగా



డీఎస్సీ, వీలైనంత త్వరగా టీచర్ల నియామకం చేపట్టే బాధ్యత తీసుకుంటానన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేశానన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై మూడోది పెట్టానన్నారు. రూ.5 కే భోజనం చేయొచ్చునన్నారు. త్వరలోనే 183 క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ప్రభుత్వానికి శక్తి వస్తే ప్రజలకు మరింత తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమది ప్రజా ప్రభుత్వం నిరంతరం వారికోసం పనిచేస్తాం అని అన్నారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ప్రభుత్వానికి సహకరించాలని చంద్రబాబు కోరారు. తప్పుతున్న కొద్దీ గత ప్రభుత్వ తప్పులు, అప్పులే కనబడుతున్నాయి. గతంలో ప్రజల బతుకులను రివర్స్ చేశారు.. కోలుకుని మళ్లీ ముందుకు వెళ్లాలి. అందరం సమష్టిగా కలిసి పనిచేద్దాం. సంపద సృష్టించి ఆదాయం పెంచుతాం.. పెంచిన దాన్ని పంచుతాం. వీరీ అందరి అభిమానం చూరగొని లోకేశ్ ఇక్కడి నుంచి పోటీ చేశారు. మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీతో ఆయన్ను గెలిపించారు. వైసిపి నేతలు ఐదేళ్ల పాటు ప్రజలను అణగదొక్కారు. పెట్టుబడులు పెట్టేందుకు భయపడే పరిస్థితి కల్పించారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఇప్పటివరకూ రూ. 1,939 కోట్లు ఖర్చు చేసేవారని.. ఇప్పుడు అదనంగా మరో రూ.819 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పెనుమాక గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ వేదికపై సీఎం చంద్రబాబు కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. ఎస్టీ వాడల్లో పర్యటించానని బనావత్ రాములుకు వృద్ధాప్య పెన్షన్, అయన కుమార్తె సాయికు వితంతు ఫించన్ రూ.7 వేలు అందించానని చెప్పారు. అలాగే ఇల్లు కట్టుకునేందుకు లక్షా 80 వేలు ఆర్థిక సాయం ఇస్తానని. వెంటనే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చానన్నారు. ప్రతి ఏడాదికి రూ. 33,100 కోట్లు పేదవారి పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో లక్షా 65 వేల కోట్లు పెన్షన్ల కోసం కేటాయిస్తామని తెలిపారు. పెంచిన పెన్షన్లు ఇస్తామని చెప్పిన హామీని 24 రోజుల్లోనే పూర్తి చేయడం తమ కమిట్మెంట్ అని చెప్పారు. ఎన్టీఆర్ హయాంలో రూ. 35తో ప్రారంభమైన పెన్షన్ ఇప్పుడు రూ. 4వేలకు చేరిందన్నారు. తన ప్రభుత్వ హయాంలోనే రూ. 2,840 పెరిగిందని వెల్లడించారు. గత ఐదేళ్ల పాలన ఒక పీడకల అని విమర్శించారు.

## పెన్షన్ల పంపిణీలో... లంచం తీసుకున్న వాలంటీర్లు

(మొదటిపేజీ తరువాయి)


శ్రీరాములు బలిదానం వల్లే మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. డొక్కా సీతమ్మ సేవల్ని మనమంతా నిత్యం స్మరించుకోవాలి. ఆమె పేరుతో కూడా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి. సమాజానికి ఏదైనా ఇవ్వాలనే ఆలోచనతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. ఆఖరిశ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు. పవన్ కల్యాణ్ పిఠాపురంలో పర్యటించారు. గొల్లప్రోలులో జనసేన వీరమహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇప్పుడు నేను కేవలం ఎమ్మెల్యేను మాత్రమే కాదు.. ఎన్డీయేకు అండగా నిలబడ్డ వ్యక్తిని. పిఠాపురం అభివృద్ధికి ఏం చేయగలనా అని నిత్యం ఆలోచిస్తున్నా. పిఠాపురాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తా. పిఠాపురానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చాకే నన్ను ఊరేగించండి' అన్నారు. 'కేంద్ర పథకం జల్ జీవన్ మిషన్ గురించి అధికారులతో మాట్లాడా. ఈ మిషన్‌కు కేంద్రం నుంచి బాగా నిధులు వస్తాయి. రాష్ట్ర వాటా ఇస్తే చాలు.. కేంద్రం నుంచి పూర్తిగా నిధులు వస్తాయి. కీలకమైన గ్రావిరీణాభివృద్ధి శాఖ పనులను గత పాలకులు విస్మరించారు. మండుటెండల్ని సైతం లెక్క చేయకుండా ఎన్నికల్లో నా కోసం పనిచేశారు. ఏమిచ్చి జనసైనికుల రుణం తీర్చుకోగలను. నేను అనుకున్న ఆశయం కోసం వీరీరంతా చేతులు కలిపినందుకు ఎన్నిసార్లు శిరస్సు వంచి నమస్కరించినా ఆ కృతజ్ఞత సరిపోదు. అరాచక పాలన, దాష్టీకాలను ఎదురొడ్డి మరీ నిలబడ్డారు. వీరీరంతా జనసేనకు బలం ఇవ్వడం కాదు ఐదుకోట్ల మంది ప్రజలకు బలాన్నిచ్చారు. జనసేన నేతలు లేని ఊరుంటుందేమో నాకు తెలియదు గానీ జనసైనికులు, వీరమహిళలు లేని ఊరుండదని పవన్ వ్యాఖ్యానించారు. నావి



కీలక శాఖలు. గెలిచాక ఎందుకు రాలేదంటే నాకు ఊరేగింపులు ఇష్టం లేదు. నేరుగా పనిలోకి వెళ్ళలనుకున్నా. కృతజ్ఞత పెన్షన్లు ఇవ్వడం ద్వారా చాటాలనుకున్నా. నా శాఖలపై అధ్యయనం మొదలుపెట్టాను. దివ్యాంగులు గతంలో చాలా నష్టపోయారు. పీఆర్ శాఖలో అడ్డగోలుగా వైసిపి నిధులు మళ్లించింది. నా శాఖలో నా వైపు అవినీతి ఉండదు. గోదావరి జిల్లాల్లో అనేక చోట్ల 80 శాతం చేపల చెరువులు.. కానీ తాగడానికి నీళ్లు లేవు. జల్ జీవన్ మిషన్‌కు కేంద్రం నిధులు ఇస్తుంది. కానీ గత వైసీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. రుషికొండలో విలాస భవనం అవసరమా నా కొత్త క్యాంప్ ఆఫీస్‌కు నా ఫర్నిచర్ నేనే తెచ్చుకుంటా అని చెప్పా. నా శాఖలో ఆర్థిక అక్రమాలు చాలా చేశారు. మేము అద్భుతాలు చేస్తాం అని చెప్పము. కానీ జవాబుదారీతనం గా ఉంటాం అని పవన్ స్పష్టం చేశారు. పిఠాపురంలో తాగునీటి సమస్య తీర్చాలన్నారు. పెన్షన్లు ఇంకా అందని వారికి అందేలా చూస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో పంచాయతీలను ఎంచుకుని పారిశుధ్యం, తాగునీటి సమస్య తీర్చుతామన్నారు. పనిచేసి నియోజకవర్గంలో విజయయాత్ర చేస్తానన్నారు. ప్రజల మన్ననలు పొందాక తనకు తాను ఎమ్మెల్యే గా ప్రకటించుకుంటానని వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. చంద్రబాబు అపార అనుభవం వలనే ఈరోజు పెన్షన్లు ఇవ్వగలిగామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ అరాచకాలు సరిదిద్ది రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లగలిగేది చంద్రబాబే అని అన్నారు. ప్రజలు తనకు సుస్థిర స్థానం ఇచ్చారన్నారు. ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు చిటికెలో పరిష్కారం కావని వెల్లడించారు. కూటమికి ఓటు వేయకపోయినా అర్హత ఉంటే పెన్షన్ వస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లు పెన్షన్ల కోసం ఒక్కొక్కరి వద్ద రూ.300 వరకు లంచం తీసుకున్నారని ఆరోపించారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఆగిపోతాయని ప్రచారం చేశారని మండిపడ్డారు. కానీ కూటమి ప్రభుత్వంలో సచివాలయాల ద్వారా చాలా వేగంగా పంచామన్నారు. కానీ ఎక్కడైనా పెన్షన్లు ఆగాయా అని ప్రశ్నించారు. అధికార వ్యవస్థను వైసీపీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. మళ్ళీ తాము వ్యవస్థలను బాగు చేస్తున్నామన్నారు. పౌరసరఫరాల శాఖలో ఎన్ని వేల టన్నుల బియ్యం పట్టుకున్నారో తెలుసుకదా అని అన్నారు. గోడౌన్‌లో ఎంత బియ్యం పెట్టుకున్నారో

తెలుసుకదా అని తెలిపారు. అది ప్రజల డబ్బన్నారు. ఇది కరప్షన్ ప్రభుత్వమన్నారు. 'వైసీపీ ఇంకా మమ్మల్ని తిడుతున్నా మేము మాట్లాడడం లేదు. కానీ వీరీ అవినీతి బయటకు తీస్తాం. చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. ఇన్నో వందల కోట్లు సంపాదించాను నేను సినిమాల్లో. అలాంటి నేను పంచాయతీ శాఖలో నాలుగు గంటలు కూర్చుంటే చాలా అవినీతి కనిపించింది అని తెలిపారు. అసెంబ్లీ సీట్లలో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించినట్లే రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రక్షిత నీరు అందిస్తామన్నారు. అరకు వెళ్లి అన్ని గ్రామాలు చూడాలని అక్కడ ప్రజల సమస్యలు అన్ని చూసి పరిష్కరించాలి అనుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే ఓ గడ్డి పోచ



**జగిత్యాల జూలై 1(నిఘా న్యూస్):** గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాలకు పట్టిన శని పో యిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చి నప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డిపారల్లాంటి వీరీరు వెళ్లలేదు ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకు పోయిందని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవితక్కతో సహా వేలమంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతుల కు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం ఇయ్యంకుడి బిల్లులు రావాలి. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు జగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హాయాంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందని అన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. 2014లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది వీరీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్య లేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్ ను పడగొట్టే ప్రయత్నం చేశారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్దంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు. రేవంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె ఎవరిని రాళ్లతో కొట్టాలే ఎవరు పిచ్చి కుక్క ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్ ను కొట్టాలా రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్నారు. వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి. ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్ గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్ లోనే చెప్పిండు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు. కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమిటీ ప్రజలు గుర్తించాలని అన్నారు. అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో కట్టేసుకుంటున్నాడు. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకు పోతుండు. జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉంది. జగిత్యాలకు పట్టిన శని పోయింద న్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారు. కుండ పగిలితే పగిలింది. కానీ కుక్క బుద్ధి తెలిసిందన్నట్లుగా వీరీ ఎమ్మెల్యే బుద్ధి తెలిసిందని కేటీఆర్ మాట్లాడారు.

## ఎనిమిది మంది ఐపీఎస్‌ల బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా సుభాశ్ నియమితులయ్యారు. కొత్తగూడెం ఓఎస్టీగా పరితోష్ పంకజ్‌ను, ములుగు ఓఎస్టీగా మహేశ్ బాబా సాహెబ్ ను, గవర్నర్ ఓఎస్టీగా సిరిశెట్టి సంకీర్త్ నియమితులయ్యారు. భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్‌ను భైంసా ఏఎస్పీగా అవినాష్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డిని, ఏటూరునాగారం ఏఎస్పీగా శివమ్ ఉపాధ్యాయను నియమిస్తూ ఉత్వర్తులు జారీ అయ్యాయి.

## గవర్నర్‌తో రేవంత్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు. ఇదిలావుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నఅసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్‌కు వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నామినేటెడ్ ఎంఎల్‌సిల అంశం కూడా చర్చకు వచ్చిందని తెలుస్తోంది. గత మార్చిలో తెలంగాణ హైకోర్టు గవర్నర్ కోటా కింద నామినేట్ అయిన ఎం.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నామినేషన్లను కొట్టేసింది. గవర్నర్ ఉత్తర్వును 2023 సెప్టెంబర్ 19న హైకోర్టు కొట్టేసింది. బిఆర్ఎస్ నాయకులు శ్రవణ్ దాసోజు, కె. సత్యనారాయణ నామినేషన్లను తిరస్కరించింది. ఆ తర్వాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ కోటా కింద వారి నామినేషన్లను తిరస్కరించారు. గవర్నర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. గవర్నర్ ఎంఎల్ సిలను నియమించేలా వారు అప్పీలు చేసుకున్నారు. ఈ క్రమంలో సిఎం భేటీలో ఈ అంశాలు కూడా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. ప్రధానంగా కేబినేట్ భేటీ, అసెంబ్లీ సమావేశలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశాలను చర్చించి ఉంటారని అనుకుంటున్నారు.

## నా గళం నొక్కేసిన బిజెపి

(మొదటిపేజీ తరువాయి)

గళాన్ని నొక్కేసింది అన్నారు. వారు నా గొంతుకను నొక్కేస్తే, ప్రజలు వారి నోరు మూయించారు. అంటే వారు 63 ఎంపీ సీట్లు కోల్పోయేలా చేశారు. ముఝే బిటానే కె చక్కర్ మే జనతా నే ఆప్కో బిటా దియా, ఆప్కే 63 ఎంపీస్ లాస్కర్ దియాఅంటూ చెప్పుకొచ్చారామె. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇంకా ఆమె ఎన్నికల సంఘాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. బిజెపి ప్రవర్తనా నియమావళిని ఎన్నికల సంఘం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని అన్నారు. ' అధికార పార్టీ, ప్రధాని కారణంగా ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని బిజెపి ఉల్లంఘించినా చూసి చూడనట్లు, విని విననట్లు వ్యవహరించింది. ఓటర్లే చివరికి ఛార్జ్ తీసుకుని బిజెపికి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతులను గురించి విమర్శిస్తూ వీరీరు వందే భారత్ బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టుకు రూ. 1.08 లక్షల కోట్లు కేటాయించారు. 'కవచ్' లేనందు వల్ల గత వారం మూడు రైళ్లు ఢీకొన్నాయి. ఇప్పుడు ఫండింగ్ చేసినా వాటిని అన్ని రైళ్లకు ఏర్పాటు చేయడానికి 50 ఏళ్లు పడతాయి' అని మహువా మొయిత్రా కడిగి పారేశారు. ఇక మన వైమానిక రంగం విపత్తుల నిలయంగా మారింది. కొత్తగా నిర్మించిన విమానాశ్రయాలు వాన నీళ్లతో నిండిపోతున్నాయి. మన మౌలిక వసతుల ఎలానింగ్ ఇలా ఏడుస్తుందని దుయ్యబట్టారు.

## పరదాల సీఎంను కాను... నేను ప్రజల ముఖ్యమంత్రిని



**అమరావతి జూలై 1(నిఘా న్యూస్):** మళ్లీ 1995 నాటి సిఎంను చూస్తారని, పాలనలో వేగంగా దూసుకుపోతానని సిఎం చంద్రబాబు అన్నారు. తన ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా మారాలని అన్నారు. పెనుమాక సభలో మాట్లాడుతూ ప్రజల సంఓఏమం లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని అన్నారు. గతంలో పరదాల సీఎంను మనం చూశామని ఇప్పుడు ప్రజల ముఖ్యమంత్రిని చూస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్, చంద్రబాబు మధ్య సరదా సంభాషణ జరిగింది. అధికారులు సెట్ అయ్యేందుకు ఇంకా టైమ్ పడుతుందనుకుంటా సర్, ఇంకా పరదాలు కడుతున్నారని లోకేశ్ అనగానే లేదు సెట్ అయ్యారని చంద్రబాబు బదులిచ్చారు. కొంతమంది ఇంకా పరదాలు కట్టడం మానుకోలేదని బతిమిలాడి తీయిస్తున్నామని లోకేశ్ చెప్పారు. మళ్లీ అలాంటివి పునరావృతమైతే పరదాలు కట్టినవారిని సస్పెండ్ చేయడం తప్ప వేరే మార్గం ఉండదని సీఎం అన్నారు. ఎవరైనా సరే పాత రోజులు మరిచిపోవాలి. ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవు. రివర్స్ పోయే బండిని పాజిటివ్ వైపు నడిపిస్తున్నాం. స్పీడ్ పెంచడం తప్ప వెనక్కి వెళ్లే పరిస్థితి ఎవరికీ ఉండకూడదు. ఆ ఆలోచనే రాకూడదు. అలా ఉండకపోతే ఒక్క షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తే అందరూ సెట్ అయిపోతారు. దానికి నేను సిద్ధంగా ఉన్నా. ప్రారంభం కాబట్టి స్లోగా వెళ్తున్నా ఇక స్పీడ్ పెంచాలి. ఈ ప్రభుత్వంలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. చరిత్ర గుర్తు పెట్టుకోవాలి. నువ్వు కూడా అప్పట్లో కుర్రాడివి. నీకు కూడా ఐడియా లేదు. అప్పట్లో హైదరాబాద్ నుంచి బయల్దేరుతున్నానంటే రాష్ట్రం మొత్తం రెడ్ అలర్ట్ ఉండేది. ఇప్పుడు అంతలా ఉండదు కానీ,తప్పు చేస్తే మాత్రం ఎవర్నీ వదిలిపెట్టను. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ దీన్ని దృష్టిలో పెట్టుకోవాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం, మంత్రి లోకేశ్ మధ్య సంభాషణ జరుగుతున్న సమయంలో సభలో నవ్వులు పూశాయి.

## కవితకు హైకోర్టులో చుక్కెదురు

### సుప్రీంను ఆశ్రయించే యోచనలో లాయర్లు

**న్యూఢిల్లీ జూలై 1(నిఘా న్యూస్):** ఢిల్లీ హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ ఆశలపై ఢిల్లీ హైకోర్టు నీళ్లు చల్లింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లనూ కోర్టు తిరస్కరించింది. లిక్కర్ స్కాం విచారణలో భాగంగా కవితను ఇప్పటికే ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపి తీర్పు వెలువరిం చారు. ఈడీ, సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకొని కవితకు బెయిల్ ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. ఈ కేసులో ఆమెను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఈడీ, సీబీఐ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కవిత సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ, ఈడీ, సీబీఐ కేసుల్లో మే 6న కవిత బెయిల్ పిటిషన్లను ట్రయల్ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్ఏ సెక్షన్19 ప్రకారం.. కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈడీ సీబీఐ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు కవిత బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం 65.18.496 మంది పెన్షన్ లబ్ధి దారులకు4.408 కోట్ల పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా పామూరు నియోజకవర్గ మొవ్వ మండలం నరసన్న పాలెం గ్రామం లో గ్రామ వార్డు మెంబర్ వేములపల్లి సుధాకర్ కొల్లీ సురేంద్ర చేతుల మీదుగా సచివాలయ సిబ్బంది. వెల్ఫేర్ డిజిటల్ అసిస్టెంట్ చిన్నం రాజశేఖర్ గ్రామంలో పెన్షన్ దారులకు పెన్షన్ అందజేశారు. అందుకున్న పెన్షన్ ఏడు వేల రూపాయలు అందుకుని. కాకి కోటేశ్వరరావు. ఆనందం వ్యక్తం చేశారు.

*-పామర్రు, జూలై 1 (నిఘా న్యూస్):*

## పోలవరంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ



**శ్రీకాకుళం, జూలై 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పోలవరం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గురుబిల్లి చిన్ననాయుడు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలు కష్టాలు చూసి మూడు వేల రూపాయలు పెన్షన్ నాలుగు వేల రూపాయలు పెంపుదల చేయడమే కాకుండా, గత మూడు నెలలుగా వెయ్యి అదనంగా చేర్చుతూ ఏడు వేల రూపాయలు పెన్షన్ అందించడంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. ఏకువ జామున సచివాలయ సిబ్బంది గ్రామాల్లో చేరుకొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వృద్ధులు,వితంతువులు,వికలాంగులు ఇతర పింఛనుదారులు ఆనందోత్సవాలు మధ్య ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా చిన్నం నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటి హామీని ఒక పండగలా ప్రజలు జరుపుకునేలా మాట నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## డాక్టర్లు ప్రత్యక్ష దైవాలు
### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి, జూలై 1 (నిఘా న్యూస్):** ప్రజలకు సేవలు అందించడంలో ప్రత్యక్ష దైవాలుగా డాక్టర్స్ ఉంటారని, రోగులకు ఆత్మవిశ్వాసం నింపి వారి ఆరోగ్యాన్ని బాగు చేసి సమాజ సేవకు అంకితం అవుతారని, అటువంటి డాక్టర్లకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాలలో డాక్టర్ మురళీధర్, శారద, పలువురు డాక్టర్లను ఆయన శాలువాలతో సన్మానించారు. వైద్య సేవలు అందుబాటులో లేని కాలంలో ప్రజా డాక్టర్ గా నియోజకవర్గంలో విశేష సేవలు అందించిన డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పదవీ విరమణ చేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యుగంధర్ రెడ్డి, శ్రీదేవి దంపతులను మాజీ మంత్రి వారి స్వగృహంలో సన్మానించారు. పదవి విరమణ అనంతరం సమాజసేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్, జాత్రూ నాయక్ తిరుమల్ సయ్యద్ జమీల్, ఫజల్, నందిమల్ల రమేష్, నీల స్వామి, మురళి సాగర్ మహేశ్వర్ రెడ్డి ప్రేమ్ కుమార్ ప్రభాకర్, చిట్యాల రాము తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చీలిక దిశగా అంబర్ పేట కాంగ్రెస్..!

- వీహెచ్ వర్సెస్ రోహిన్ రెడ్డి గ్రూపులకు మధ్య వర్గ పోరు
- రోహిత్ రెడ్డి వర్గానికి పదవులు, విహెచ్ వర్గానికి మొండిచేయి





**అంబర్ పేట, జూలై 1 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారస్థాయికి చేరుకుంది. డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా నియమితులైనప్పటి నుండి ఇక్కడి పార్టీలో గ్రూపు రాజకీయాలు ప్రారంభమయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో మాజీ పిసిసి అధ్యక్షుడు వి. హనుమంతరావు నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉండేవారు. గత కొన్నేళ్లుగా విహెచ్ కనుసన్నల్లోనే అంబర్ పేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పనిచేసేవారు. అలాగే పార్టీ సీనియర్లకు రాష్ట్ర,నగర స్థాయి పదవులను ఇప్పించడంలో విహెచ్ కీలక పాత్ర పోషించేవారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం నుండి ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డిని పార్టీ అధిష్టానం వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దించింది. ఈ ఎన్నికల్లో ఆయన ఓటమిపాలయ్యారు. ఈ క్రమంలోనే పార్టీ అధిష్టాన వర్గం రోహిన్ రెడ్డికి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బాధ్యతలను అప్పగించింది. ఇన్ ఛార్జ్ గా రోహిన్ రెడ్డి ఏళ్లనుంచి పార్టీ కోసం పని చేస్తున్న సీనియర్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సి ఉంది. అయితే రోహిన్ రెడ్డి సీనియర్ నేతలను విస్మరించి కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయకులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో సీనియర్లు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి పదవుల పంపకంలో తీరని అన్యాయం జరుగుతుందని పలువురు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. రోహిత్ రెడ్డి సీనియర్లను ఏమాత్రం సంప్రదించకుండా కొత్తగా బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన యాసిన్ షరీఫ్, కృష్ణా గౌడ్, మహమ్మద్ అలీమ్‌లకు కీలక పదవులు కట్టబెట్టినట్లు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. విహెచ్ వర్గాన్ని కావాలని ఆయన పక్కన పెడుతున్నారని వారు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు న్యాయం జరుగుతుందని ఆశించిన సీనియర్లకు ఈ పరిస్థితులు మింగుడు పడడం లేదు. గత పదేళ్లపాటు పార్టీ అధికారం లేకున్నప్పటికీ తాము పార్టీని అంటిపెట్టుకొని ఉన్నామని, అలాంటి తమను కాదని కొత్తగా ఇతర పార్టీల నుంచి వచ్చిన పదవులు ఇవ్వడం ఏమిటని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీలో జరుగుతున్న పరిణామాలతో విసిగిపోయిన కొంతమంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలోకి జంప్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

# నేతల ఇళ్ల ముందే రోడ్డు వేసు కుంటున్నారు

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు



**చిలుకానగర్, జూలై 1 (నిఘా న్యూస్):** ప్రజావాణి లో ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ ఆంజనేయులుకు చిల్కానగర్ బిజెపి నాయకులు, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, బిజెపి నాయకులు రామరాజు యాదవ్, బీరప్పగడ్డ కాలనీ అధ్యక్షులు రాచకొండ శివకుమార్ చిల్కానగర్ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని బీరప్పగడ్డలో నూతన రోడ్డు అనుమతులు ఉన్న నిర్మాణం చేయడం లేదని పిర్యాదు చేశారు. అనంతరం గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో చాలా కాలనీల్లో రోడ్లు తవ్వి వదిలేశారని అందువలన గుంతలు ఏర్పడి ప్రయాణికులకు పదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంచిగా ఉన్న రోడ్లు తోలగించి నూతన రోడ్లు వేస్తున్నారని కానీ రోడ్లు పూర్తిగా ధ్వంసమైన బాగలేనిచోట రోడ్లను వేయడం లేదని కనీసం మరమ్మతులు చేపట్టక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని గతంలో కూడ కేవలం నాయకుల ఇళ్ల ముందు నూతన రోడ్లు వేసుకుంటున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని గోనె శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్య విపరీతంగా ఉందని ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందని కొన్ని బస్తీల్లో తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ కమీటీ సభ్యులు లక్ష్మినారాయణ, నర్సింహ్మా యాదవ్, షేక్ హాసన్, కిరణ్ కుమార్, మణికంఠ, మహ్మద్ సికిందర్, వై.శ్రీధర్, బిజెపి నాయకులు పోలోజు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా



**శ్రీకాకుళం, జూలై 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మర్రిపాడు పంచాయితీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా మంత్రి టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు కింజరాపు అచ్చనాయుడు ఆదేశానుసారం సంతబొమ్మాళి మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల హామీలను ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి బకాయిపడిన వెయ్యి రూపాయిలు చొప్పున మూడు వేలు కలిపి జూలై నెలలో నాలుగు వేలతో సహా ఒక వ్యక్తికి పెన్షన్ ఏడు వేలు రూపాయిలు చెల్లించారు. ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారని రాంప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెంచిన మూడు వేల రూపాయల పెన్షన్ చివరి సంవత్సరం వరకు ఇచ్చుకోలేని ధీనస్థితి అని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా రాంప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనుదారులతో పాటు మర్రిపాడు,చిన్న మర్రిపాడు శెలగపేట తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిరన్న ఉత్సవాలకు సౌకర్యాలు కల్పించండి



**వరంగల్, జూలై 1 (నిఘా న్యూస్):** తొలి ఏకాదశి రోజున జరుగు శ్రీ బీరన్న స్వామి ఉత్సవాలకు ఉర్సు చెట్లోళ్ల గడ్డ వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేదా రహదారి అంతయు ఎగుడు దిగుడు లేకుండా రోడ్డు సమాంతరంగా ఉండునట్లు తగు చర్యలు తీసుకోవాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్ సెల్ కార్యక్రమంలో 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి వినతిపత్రం ఇవ్వగా పై విధంగా స్పందించినారు 40వ డివిజన్లో స్మార్ట్ సిటీ పనుల కింద రోడ్డు నిర్మాణం కోసం మూడు మాసాల క్రితం ఉరు సు చెట్లోళ్ల గడ్డ వద్ద రోడ్డు తవ్వి వదిలి వేసినారు ఇటీవల కురుస్తున్న వర్షంల వలన రోడ్డు అంతయు ఎగుడు దిగుడుగా ఉండి బాటసారులు వాహనదారులు ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలవుతున్నా రన్నారు. ఈనెల 17వ తారీఖున బీరన్న స్వామి జాతర సందర్భంగా కురుమ మహిళలు వందలాదిమంది బోనాన్ని నెత్తిన పెట్టుకొని వెళ్ళు క్రమంలో ఒగ్గు కళాకారులు డోల విన్యాసాలు ప్రదర్శించ బడును. ఈ ఉత్సవాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్, మేయర్ గుండు సుధారాణి, ప్రజా ప్రతినిధులు కార్పోరేటర్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతారు. భక్తులకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వెంటనే సిసి రోడ్ పనులు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# దెండుకూరు ఆరోగ్య కేంద్రంలో.. పెరుగుతున్న సాధారణ ప్రసవాలు

- పిహెచ్సిలో ప్రసవంపై గర్భిణుల ఆసక్తి
- రెండు నెలల్లో 15 సాధారణ ప్రసవాలు



**మధిర, జులై 1 (నిఘా న్యూస్):** నేను రానుబిడ్డో సర్కారు దవాఖానకు అని ఓ సినీ రచయిత రాసిన పాటను మండల పరిధి దెండుకూరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తిరగరాస్తున్నారు. నేను పోతా సర్కారు దవాఖానకు అని ప్రజలు అంటున్నారు. ప్రజలు ప్రధానంగా ఎక్కువ డబ్బులు ఖర్చు చేసేది విద్య, వైద్యంపైనే. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండింటికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం పొందే వారి సంఖ్యలో రోజు రోజుకు పెరుగుతున్నది. సమగ్ర రక్షణ వ్యవస్థతో సాధారణ ప్రసవాలు పెరుగుతున్నాయి. మాతా శిశు మరణాలు తగ్గాయి. ఖమ్మం జిల్లా మధిర పరిధి దెండుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పై కలం నిఘా ప్రత్యేక కథనం.. మే నుంచి జూన్ వరకు 2 నెలల్లో రిజిస్టర్ అయిన వారిలో 48 గర్భిణులు ప్రభుత్వ దవాఖానలను ఆశ్రయించగా 15 మంది సాధారణంగా ప్రసరించారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి నాయక్ తెలిపారు. గర్భం దాల్చిన మొదటి నెలలో సంబంధిత ప్రభుత్వ దవాఖానల్లో రిజిస్టర్ చేసుకుంటే బిడ్డ పుట్టే వరకు వైద్య సిబ్బంది పూర్తి స్థాయి బాధ్యత తీసుకుంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా రక్తం,ఎత్తు,బరువు తదితర పరీక్షలు నిర్వహిస్తున్నారు. రక్తం అవసరమైతే వైద్య సిబ్బందే అంబులెన్స్‌లో పై దవాఖానాలకు తీసుకెళ్లి, అందేలా చర్యలు తీసుకుంటున్నారు. తల్లీ,బిడ్డా ఆరోగ్యానికి అవసరమైన మందులను ఇస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పౌష్టికాహార అందజేస్తున్నారు. 6 నెలల నుంచి ప్రసవించే వరకు వైద్యాధికారి పర్యవేక్షిస్తున్నారు. అన్ని రకాల చర్యలతో మహిళలు సాధారణగా ప్రసవిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేయించుకున్న మహిళలకు ప్రభుత్వం బేబీ కిట్ అందజేస్తుంది. అందులో చంటి పిల్లలకు అవసరమైన వివిధ రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి. అదే.. ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రసవం చేయించుకుంటే రూ.50వేల నుంచి రూ.80వేల వరకు ఖర్చవుతుంది. దీంతో దెండుకూరు పీహెచ్సీ పరిధి గ్రామాల పేద,మధ్య తరగతి వారు గవర్నమెంట్ హాస్పిటల్స్‌నే ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ పీహెచ్‌సీలో వందశాతం సాధారణ ప్రసవాలే జరుగుతున్నాయి. డాక్టర్లు, నర్సులు వైద్యం మంచిగా అందిస్తున్నారని గర్భిణీలు చెబుతున్నారు. సర్కారు దవాఖానలో ఉచిత పరీక్షలు పీహెచ్‌సీలో 57 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారు. రోగుల నుంచి నమూనాలు సేకరించి ఉచితంగా పరీక్షలు చేస్తున్నారు. ఇక్కడ చేయలేని పరీక్షల నమూనాలను రోజు టీ-హబ్ వాహనంలో ఖమ్మం పంపించి పెద్దాస్పత్రిలో చేయిస్తున్నారు. సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకునేందుకు ఇంటింటి జ్వర సర్వే,కోవిడ్ పరీక్షలు స్థానికంగా చేస్తున్నారు. ఆశా వర్కర్లు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. నెలసరి చెకప్ కోసం ఆశా వర్కర్లు ప్రభుత్వ వాహనాల్లో గర్భిణులను పెద్దాస్పత్రికి తీసుకెళ్లి పరీక్షల అనంతరం పైసా ఖర్చు లేకుండా ఇంటికి పంపిస్తున్నారు. ఒకసారి గర్భిణి ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే స్కానింగ్ టెస్టులు, మందులు ఇలా కనీసం రూ.5వేల నుంచి రూ.8 వేల వరకు ఖర్చు వస్తుంది. అలాంటి వాటిని ప్రభుత్వమే భరిస్తున్నది. గర్భం దాల్చినప్పటి నుంచే వారికి అన్ని రకాలుగా వైద్య సేవలు అందుతున్నాయి.

## పేద విద్యార్థులకు ఫీజు తగ్గించాలి
### మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 1 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద విద్యార్థులకు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు తక్కువ చేయాలని కోరడం జరిగింది. సానుకులంగా స్పందించిన మల్లారెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు వచ్చినా ఆర్థిక స్తోమత లేక చదువుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. అలాంటివారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో సంప్రదించి వారికి చెల్లించే ఫీజులో వెలుసుబాటు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెడిసిన్ సీటు వచ్చి చదివే స్తోమత లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఐదు సంవత్సరాల ఫీజులు తానే చెల్లిస్తూ అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాములు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం
### కార్పొరేటర్ బన్నాల



**చిలుకా నగర్, జూలై 1 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ప్రధాన ఉపాధ్యాయులు అంజి రెడ్డి, ఇద్దరు టీచర్లు సోమవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతను కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతా మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డికి అదేవిధంగా బదిలీపై వచ్చిన ఇద్దరు టీచర్లకి శుభాకాంక్షలు తెలుపుతూ చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలని, పిల్లలని బాధ్యతగా చూసుకోవాలని అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనని సంప్రదించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పాఠశాలలో కావలసిన వసతులని అన్నిటిని సమకూరుస్తానని అదేవిధంగా చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్, జంగారెడ్డి పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వద్దు
### పీర్జాదిగూడ మేయర్ వెంకట్ రెడ్డి



**పీర్జాదిగూడ, జూలై 1 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రజావాణిలో వివిధ విభాగాలకు చెందిన 24 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఏఈ బిక్షపతి, టిపిఓ అలిపాషా, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఏఈకి ప్రమోషన్
### ఘనంగా సన్మానం చేసిన ఎంపిపి బోడ



**పాలేరు, జులై 1 (నిఘా న్యూస్):** పాలేరు మండల పరిధిలోని పంచాయతీ రాజ్ ఎఈ.ఎం.డీ.ఇఫ్రాన్ డీఈ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆయనను కార్యాలయం సిబ్బందుల, అధికారుల, ప్రజా ప్రతిధుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ ఎండి ఇఫ్రాన్ డిఈ గా పదోన్నతి పొందడం శుభ పరిణామమనీ, గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పన కోసం అనేక సంక్షేమ పథకాలలో పేద ప్రజల అభివృద్ధి కోసం ఎండి ఇప్రాన్ సహకరించారని వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించడం జరిగిందని తెలిపారు. ఎండి ఇప్రాన్ ఇలాగే అంచలంచెలుగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర సాధనలో పాలుపంచుకొన్న ఉద్యమకారుడు టేకులపల్లి రామచందర్ జన్మదిన వేడుకలు డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి రామచందర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వ్యాపార సంఘ అధ్యక్షులు నల్లబాబు, నాచారం మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోరపాక అంజి మంగోలి శివ ,పొన్నాల మహేందర్, ప్రభాకర్ బాలరాజు, ఎలా సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

-నాచారం, జూలై 1 (నిఘా న్యూస్):

## కృష్ణ సాగర్ ను సన్మానించిన సింగిరెడ్డి



**వనపర్తి, జూలై 1 (నిఘా న్యూస్):** అల్లంపూర్ నుండి హైదరాబాదు వరకు పర్యావరణ పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న వనపర్తికి చెందిన చీర్ల కృష్ణ సాగర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం కొత్తూరు దగ్గర సన్మానించారు. కృష్ణ సాగర్ కు సంఘీభావంగా నిరంజన్ రెడ్డి మొక్కను నాటారు. వాతావరణ కాలుష్య నివారణకు, సమాజములో ఉన్న రుగ్మతలను, మూడ నమ్మకాలను పారద్రోలాలని, జంతువులను ప్రేమించాలని కోరుతూ కృష్ణ సాగర్ పాదయాత్ర చేస్తున్నారు. కృష్ణ సాగర్ పాదయాత్ర దిగ్విజయం కావాలని నిరంజన్ రెడ్డి కోరారు.

## రక్త దానం ద్వారా ప్రాణధాతలు కండి

### శ్రీకాకుళం లయన్స్ క్లబ్ డాక్టర్ బొడ్డేపల్లి సురేష్



**శ్రీకాకుళం, జూలై 1 (నిఘా న్యూస్):** నేడు ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో సోమవారం రక్త దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు సింధూర హాస్పిటల్ అధినేత పి.బి.కామేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారికి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ రక్తం కొరత కారణంగా ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. రక్త దానం వలన పది మందికి ప్రాణం పోయవచ్చు. కావున రకదాతలు కండి, ప్రాణాలను నిలపండని డాక్టర్ సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, సెక్రెటరీ పైడి సింధూర, ట్రెజరర్ జోగి భారతి, జోన్ చైర్మన్, డా.బాడాన దేవభూషన రావు, పూర్వపు సెక్రటరీ టెక్కం రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు చార్టెడ్ అకౌంట్టెంట్ విశ్వేశ్వర రావు, పొడుగు చరణ్, ఈశ్వర రావు, గుత్తు చిన్నారావు, శివతేజ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



**బాలాపూర్, జూలై 1 (నిఘా న్యూస్):** జిల్లేల్ గూడ అంబేద్కర్ విగ్రహం సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయానికి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 41వ డివిజన్ కార్పొరేటర్, లయన్స్ క్లబ్ సభ్యులు బొక్క రాజేందర్ రెడ్డి అరుంధతి దంపతులు రెండు లక్షల 22వేల 999 రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం, అభివృద్ధికి తనవంతు సహాయం అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి కృపా గ్రామస్తులకు, భక్తులకు ఎల్లవేళలా ఉండాలని కొరుకున్నట్లుగా తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు జే దామోదర్ రెడ్డి, కోశాధికారి కె కెమాద్రి, సలహాదారులు ఎస్ యాది రెడ్డి గబి అంజి రెడ్డి, కె వల్లభ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు



**కారేపల్లి, జూలై 1 (నిఘా న్యూస్):** కారేపల్లి సుబ్బయ్య కుంట చెరువు సమీపంలో గంగమ్మ తల్లి ఆలయంలో నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ద్వారబంధం ప్రతిష్ట మహోత్సవం నాగసాయి శర్మ సమక్షంలో కార్యక్రమాన్ని జరిపారు. ఈ వేడుకను చూడడానికి కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రతిష్ట వేడుకల్లో నిమగ్నమైన ప్రజలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, కులపెద్ద కేతిమల్ల శీను, పాలిక పెద్దకోటయ్య, మేకల మల్లయ్య, పాలిక చిన్న కోటయ్య, గూగులోత్ శీను, దేగల ఉపేందర్, తోగర శీను తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఉంటాను

## భరోసా నిచ్చిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, జూలై 1 (నిఘా న్యూస్):** మియాపూర్ డివిజన్ పరిధిలోని యం ఏ నగర్ కాలనీ లో ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న పేద, మధ్య తరగతి ప్రజలకు ఇటీవల హెచ్ఎండిఏ అధికారులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాలనీ లో పర్యటించి పేద, మధ్య తరగతి ప్రజలకు ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ యం ఏ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు సోమవారం రోజు కాలనీ లో పర్యటించడం జరిగినదని, తీవ్ర ఆందోళనకు గురి అవుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటాం అని ఎటువంటి ఆందోళన చెందవద్దు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. గతంలో జిహెచ్ఎంసి కమిషనర్ గా ఉన్న జనార్ధన్ రెడ్డి మేము, అధికారులు స్వయంగా వెళ్లి భూమి ఆక్రమణ జరుగకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) వేస్తాం అని ప్రతిపాదించగా అప్పట్లో హెచ్ఎండిఏ లో పనిచేసే కొంత మంది అధికారులు వ్యాపారం చేస్తున్నారని కమిషనర్ కి మాకు ప్రజల నుండి వినతి పత్రం ద్వారా తెలియచేయడం జరిగిందని అన్నారు. కంచె వేయకుండా అప్పట్లో అడ్డుకున్నారని, ఇంత మంది అధికారులు ఉన్న ఈ రకంగా అక్రమాలు జరుగుతున్నాయని చెప్పడం ఎంత వరకు సమంజసం అని, 15 రోజులుగా ఆ భూమి ని కబ్జా చేయాలని ఇతర జిల్లాల నుండి ఇతర ప్రాంతాలనుండి భారీ ఎత్తున్న వచ్చి సమావేశాలు నిర్వహించి, దావత్ లు చేసుకుంటూ భూమి కబ్జా చేస్తుంటే ప్రభుత్వ వ్యవస్థలు అన్ని నిమ్మకు నీరెత్తనట్టు మిన్నుకుండి పోయి అశ్రద్ధకు నిదర్శనంగా నిలిచాయని అనటంలో ఎటువంటి సందేహం లేదుని ఎమ్మెల్యే



గాంధీ అన్నారు. గత 30 నుండి 35 సంవత్సరాలుగా ఇప్పటి వరకు నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు మంచి నీటి వసతి, డ్రైనేజి,సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించడం జరిగినదని, మేము ఎప్పుడు 30 నుండి 35 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. పాత ఇండ్ల జోలికి వెళ్లకుండా నూతనంగా కబ్జా చేసి నిర్మించిన ఇండ్లను మరియు కబ్జాదారులను నిరోదించండని మాకు ఎటువంటి అభ్యంతరం లేదు కానీ 350 మంది పాత ఇండ్లకు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని ఎమ్మెల్యే గాంధీ తీవ్రంగా ఆక్షేపించారు. ఎంతో కాలంగా నివాసం ఉంటున్న ,ఇప్పటి వరకు నివాసం ఉంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు మరియు పార్టీలకతీతంగా మద్దతు ఇస్తాం అని, వాటి జోలికి వస్తే పేద కుటుంబాలకు అండగా నిలబడుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. గతంలో కోర్టు క్రమబద్ధీకరణ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగినదని, యాథాస్థితి (స్టేటస్ కో) మెయింటైన్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగినదని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఇప్పటి



వరకు నివాసం ఉంటున్న పేద వారికి న్యాయం చేయాలని, కొత్తగా కబ్జాకు గురయ్యే భూమి ని కాపాడాలని, ప్లాట్లు చేసి వ్యాపారం చేసే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న పాత ఇండ్లలో నివాసం ఉంటున్న పేద ,మధ్య తరగతి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా , అధికారులుగా మన పైన ఉందని, అవసరమైతే ప్రభుత్వం దృష్టికి, హెచ్ఎండిఏ కమిషనర్ దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లిఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న పాత ఇండ్లలో నివాసం ఉంటున్న పేద ,మధ్య తరగతి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు గంగాధర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్, కృష్ణ రావు, జంగం మల్లేష్, రాజు గౌడ్, శివ, వెంకటేష్, నరేష్, రాజు, దశరథ్, రహ్మేతుల్లా, భీమ్ రాజు, నర్సింలు గౌడ్, నాగరాజు, పాండు, మరియు మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బైకు చోరీ నిందితుల అరెస్ట్

## 12 బైకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**తూప్రాన్, జూలై 1 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతరాజుపల్లి వద్ద తూప్రాన్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమాన స్పదస్థితిలో ఇద్దరు వ్యక్తులు తిరగడాన్ని గమనించిన పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో వర్గల్ మండలనికి సంబంధించిన బూరుగుపల్లి స్వామి (35) మల్లేష్ (34)ను పోలీసులు పూర్తిస్థాయిలో ఆరా తీయగా బైకు చోరీలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు. సోమవారం మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఇద్దరిని పూర్తిస్థాయిలో విచారణ చేయగా 12 బైకులు చోరీ చేశామని చెప్పడంతో తూప్రాన్ పోలీసులు 12 బైకులను స్వాధీన పరుచుకోవడం జరిగిందని ఇందులో 9 బైకుల కేసు నమోదైనట్లు 3 బైకుల ఓనర్లకు సమాచారం ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. అయితే ఇందులో తూప్రాన్ పరిధిలో 3 బైకులు, మనోహరబాద్ పరిధిలో 2 బైకులు, సిద్దిపేట, కుకునూర్ పల్లిలో ఒక్కొక్కటి గజ్వేల్ లో బైకులను చోరీ చేశామని దొంగలు ఒప్పుకున్నారని వీరిరువురిని పోలీస్ కేసు నమోదు చేసి రిమాండ్ కు





తరలించామని వివరించారు. ఈ కేసును చేదించిన ఎస్ఐ శివానందం, ఎస్ఐ 2 యాదగిరి, కానిస్టేబుల్ సురేష్, కృష్ణ, నాగేంద్ర బాబులను ఎస్పీ బాలస్వామి అభినందించారు. ఈ మీడియా సమావేశంలో డిఎస్పి వెంకట్ రెడ్డి, సిఐ రంగస్వామి, ఎస్ఐ శివానందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సిపిఎం నాయకులకు సన్మానం



**వైరా, జూలై 1 (నిఘా న్యూస్):** ప్రజా ఉద్యమాల్లో నిబద్ధతతో 80 సంవత్సరాల పైబడిన వయసులో సీనియర్ కామ్రేడ్లు పనిచేయడం యువతకు ఆదర్శం కావాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం అన్నారు. సిపిఎం వైరా మండల రాజకీయ శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా సోమవారం పాలడుగు గ్రామంలో సీనియర్ నాయకులకు ఘన సన్మానం చేశారు. పాలడుగు గ్రామంలో తొలి తరం కమ్యూనిస్టు కార్యకర్తలు ఎస్.కె అబ్దుల్ రెహమాన్, ఎస్.కె మౌలాలి, షేక్ యాకుబ్ అలీ, వనమా చిన్న సత్యనారాయణ, సూర్యదేవర శంకరయ్యలకు శాలువాలు కప్పి గ్రామ పెద్దలు శ్రీరామనేని శ్రీనివాసరావు, పొట్లపల్లి అగయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 70 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు పార్టీలో చేరి 80, 90 సంవత్సరాల పైబడిన వయసులో నేటికీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆదర్శ కృషి చేసిన వారి అడుగుజాడల్లో నేటి యువత ప్రజా ఉద్యమాలను కోనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, కిలారు శ్రీనివాసరావు, తూము సుధాకర్, సిపిఎం గ్రామ కార్యదర్శి ఎస్.కె మజీద్, ఐద్వా వైరా మండల కార్యదర్శి షేక్ షైహనాబీ, షేక్ మజీద్ బీ, షేక్ రేహనా, జగ్రిపోతుల పుష్పారాజ్యం శీలం వెంకటరెడ్డి, పొట్లపల్లి ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలను వదిలేసి పేదలకు నోటీసులా..?







- **హెచ్ఎండిఏ నోటీసులను ఉపసహరించు కోవాలి**
- **భారీగా కదిలిన ముజఫర్ అహ్మద్ నగర్ ప్రజలు**

**శేరిలింగంపల్లి/మియాపూర్, జూలై 1 (నిఘా న్యూస్):** ఎంసీపీఐయు ఆధ్వర్యంలో రంగారెడ్డి కలక్టర్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ మియాపూర్ ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ముజఫర్ అహ్మద్ నగర్లో ఉంటున్న పెద ప్రజల ఇళ్ళకు గత నెల 27 నుండి హెచ్ఎండిఏ అధికారాలు కాళి చేయాలని నోటీసులు ఇవ్వడం అన్యాయం అని అన్నారు. పెద్ద భూభకాసురులను వదిలి పెద వాళ్లకు నోటీసులు ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురుచేయడం సరైన పద్ధతి కాదని ఇదేనా ప్రజల పాలన అంటే అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇస్తున్న నోటీసులను ఉపసహరించుకొని వారి ఇళ్లకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మియాపూర్ డివిజన్ కార్యదర్శి పల్లె మురళి మాట్లాడుతూ. భూభాకాసురులు, కబ్జాదారులపై అనేక ఫిర్యాదులు చేశాము వాటిని కనీసం పట్టించుకోని అధికారులు పేదలపై ఉక్కుపాదం మోపే ప్రయత్నం చేస్తుంది అని మియాపూర్ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా ఉంటున్న పేద ప్రజల బస్తీల జోలికి వొస్తే ఎంసీపీఐయు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని ప్రజలకు పార్టీ అండగా ఉంటుందని అదే విధంగా వాళ్ళిచిన నోటీసులకు చట్టపరంగా సమాధానం చెప్తం అని అన్నారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని సానుకూలంగా స్పందించి న ఎమ్మార్వో కి సమస్యని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు కుబుం సుకన్య, తుకారాం నాయక్, మహిళా సంఘ నాయకుల అంగడి పుష్ప,అనితా శివాని,సుల్తాన్ బేగం, రజియా బేగం, పార్టీ నాయకులు చందర్, కె.వెంకటేష్, కే.సుభాష్. స్థానిక బస్తి ప్రజలు హాజరైనారు.

## వాండ్రాడలో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి



**శ్రీకాకుళం, జూలై 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి మండలం వాండ్రాడ గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రూ.7 వేలు పింఛన్ సొమ్మును వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అందించారు. ఎన్నికల ముందు ఎన్నికల ప్రచార సభల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ రూ.3000 నుంచి రూ.4000 లకు పెంచుతామని,ఆ పెంచిన వెయ్యి రూపాయిలు ఏప్రిల్,మే,జూన్ నెలల్లో బకాయితో కలిపి ఏడు వేలు జూలైలో అందిస్తామని ప్రకటించారు.ఎన్నికల్లో గెలిచిన వెంటనే రెండవ సంతకం పెన్షన్ ఫైలుపై పెట్టారు.ఆ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జూలై 1వ తేదిన చేపట్టారు.పెరిగిన పింఛన్ రూ. 4 వేలు,మూడు నెలల బకాయిలు 3వేలు మొత్తం రూ. 7వేలు అందజేయడం పట్ల అవ్వా తాతలు,అక్క చెల్లెమ్మలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మొదటి నెలలోనే నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జేజేలు పలుకుతూ ఆశీస్సులు తెలుపుతున్నారు. తమ అధి నాయకుడు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్



**వేములవాడ, జులై 1 (నిఘా న్యూస్):** వేములవాడ నియోజక వర్గంలోని మూడపెల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బొడ్డు దేవయ్య కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆయనతో పాటు మాజీ సర్పంచులు చిలుక అంజి బాబు, బాబురావు, మాజీ ఎంపీటీసీ అబ్బగోని రవీందర్ గౌడ్ బొప్ప వెంకన్న శంకర్ గుడిసె దేవరాజు విజయ్ యాదవ్ తదితరులున్నారు.

## చిల్లపేటలో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం



**శ్రీకాకుళం, జూలై 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాల్లవలస గ్రామపంచాయతీ చిల్లపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకత ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మాజీ సర్పంచు గున్న నాగభూషణరావు తెదేపా నాయకులు ప్రగడ గోపాలరావు ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో వైభవంగా జరుపుకున్నారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మూడు వేలు రూపాయల నుంచి నాలుగు వేలు రూపాయలకు పెన్షన్ పెంచుతూ గత ఏప్రిల్, మే, జూన్ నెలల 1000 రూపాయలు చొప్పున పెంపుదల బకాయిలు మొత్తం కలిపి ఏడు వేలు రూపాయలు ప్రతి పింఛను దారునికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి జి.విజయ్ కుమార్, ఏ.హెచ్.ఏ నక్క సత్యన్నారాయణ, గ్రామానికి చెందిన అప్పిని కాంతారావు, బాలక వైకుంఠ రావు,మార్పు రమణమ్మ,బెండి మల్లేష్, పెద్దపు నాగేశ్వరరావు,మార్పు ఈశ్వరరావు, గున్న మల్లేష్, మార్పు కోటేశ్వరరావు, తదితర తెదేపా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## చికిత్సలు చేసి పునర్జన్మ నిస్తున్న వైద్యుడు

### ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్



**వనపర్తి, జూలై 1 (నిఘా న్యూస్):** మనకు జన్మనిచ్చేది తల్లి బాధ్యత నేర్పేది తండ్రి జ్ఞానం నేర్పేది గురువు అవసరం అయినప్పుడు తగిన చికిత్స చేసి పునర్జన్మ నిచ్చేది వైద్యుడు అని అందుకే మన సమాజంలో వైద్యున్ని భగవంతునితో పోలుస్తామని ప్రజావాగ్గేయ కారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో టీజేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా బీదన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నిబద్ధత, ఓర్పు, సేవ నిరతితో పనిచేసే వైద్యుల సేవలను గౌరవిద్దామని చెప్పారు. బీదర్ చంద్ర రాయ్ బీహార్ రాష్ట్రంలో జన్మించారని, బ్రిటన్ లో వైద్య విద్యను అభ్యసించి కలకత్తా మెడికల్ కాలేజీలో కొంతకాలం ప్రొఫెసర్ గా పని చేశారని చెప్పారు. మహిళలకు, పిల్లల కోసం చిత్తరంజన్ లో సేవాసదన్ అనే వైద్యశాలను ఏర్పాటు చేశారని, తథానంతరం జాదవ్ పూర్ నుండి ఎమ్మెల్యేగా, కలకత్తా నగరానికి మేయర్గా పనిచేశారని, ఆయన సేవలకు గుర్తింపుగా భారతరత్న పురస్కారాన్ని పొందారని, బీసీ రాయ్ జన్మదినాన్ని జాతీయ డాక్టర్స్ డే గా జరుపుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకంటి నరసింహ శర్మ, గంధం నాగరాజు, బాలేమియా, బండలయ్య, రఘునాథ్ రెడ్డి, ఎలిసెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నూతన కార్యవర్గం



**మోత్కూరు, జూలై 1 (నిఘా న్యూస్):** రైతు సంఘం మోత్కూర్ మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు తెలిపారు. అధ్యక్షులు పాటి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు పసునూరి చంద్ర రెడ్డి,సహాయ కార్యదర్శి చింతల కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు ఎన్నం వెంకట్ రెడ్డి,మెండు శేఖర్ రెడ్డి, పానుగుల రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నికైన పాటి శ్రీనివాస్ రెడ్డి, దడిపల్లి ప్రభాకర్ రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతం అన్నారు.

## సమస్యలను పట్టించుకోని నేతలు అధికారులు

### బిజేపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్




**పటాన్ చెరు, జూలై 1 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ ఆరోపించారు. పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుపైవర్షపు నిలవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో ప్రజలు మలేరియా, డెంగ్యూ లాంటి రోగాల బారి పడుతున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని విమర్శించారు. దీంతో పాటు అంబేద్కర్ కాలనీలో రోడ్లు వేస్తామని రోడ్లను తవ్వి ఏడాది గడిచినా ఇప్పటివరకు రోడ్లు వేయక పోవడంతో రాత్రిపూట ప్రజలకు, ప్రత్యేకించి వృద్ధులకు నడవడానికి ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని బైండ్ల కుమార్ హెచ్చరించారు.



మోత్కూరు పట్టణంలో గత 22 సం.రాలుగా పవిత్రమైన వైద్య వృత్తిలో రాణిస్తూ అనేక విధాలుగా చిన్న పిల్లలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తున్న ఓం సాయి ప్రాథమిక చిన్నపిల్లల డాక్టర్ మిర్యాల చంద్రశేఖర్ ని సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బిళ్లపాటి మహేందర్ రెడ్డి,వారాల నరేష్ చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమబెంగాల్ కు చెందిన ప్రఖ్యాత వైద్యుడు దివంగత డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతిని జాతీయ వైద్యుల దినోత్సవం గా పాటిస్తారు.

*–మోత్కూరు, జూలై 1 (నిఘా న్యూస్):*


# వల్లివేడు పంచాయతీలో పెన్షన్ల పంపిణీ




**చంద్రగిరి, జూలై 1 (నిఘా న్యూస్):** పాకాల మండలం వల్లివేడు పంచాయితీ పరిధిలోని గ్రామ సచివాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఎమ్మెల్యే పులివర్తి నాని చిత్ర పటాలకు మేళ తాళాలతో పాలాభిషేకం చేసి ఒక పండగ వాతావరణంలో పెంచిన పెన్షన్ ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,ఎంపీడీఓ నాగేంద్రబాబు,తాసిల్దార్ శ్రీవాణి,ఎంపీటీసీ విజయ సింహరెడ్డి,ఈ.ఓ.పి.ఆర్.డి మాలతి,స్థానిక నాయకుల సమక్షంలో వారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం సోమవారం చేశారు.అలాగే టిడిపి నాయకులు బైనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ మొట్ట మొదటగా పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టింది గతంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని చెప్పారు.ఈ పెన్షన్ ని చంద్రబాబు నాయుడు గతంలో రెండువందల రూపాయల నుంచి రెండువేల రూపాయల వరకు పెంచి,ప్రస్తుతం దీనిని నాలుగువేల రూపాయల వరకు పెంచడం జరిగిందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మాట నెరవేర్చుకోవడం తెలుగుదేశం పార్టీకే సాధ్యం అని పేర్కొన్నారు. చెన్నుగారిపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ బరోసా ఫెక్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బార్లీ కొండబంగ్లా లక్ష్మీ పురం దళితవాడలో వరలక్ష్మి వేణు దంపతుల కుమార్తె చిన్నారి తొమ్మిది సంవత్సరాలు గల వర్షిణి అనారోగ్యంతో వున్నందున వైద్య ఖర్చుల నిమిత్తం ఇరవైవేల రూపాయలను తెలుగు యువత నాయకుడు కొత్తపల్లి తులసీరాం చౌదరి స్వంత డబ్బును పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి,సీనియర్ నాయకుడు నంగా బాబు రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కనుమూరి సురేష్ చౌదరి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పల్లుణ, బీజేపీ నాయకుడు వెంకటాద్రి నాయుడు, గోకుల్, సాయి, శేఖర్, నాగూర్, ఆంజనేయులు, వెంకటేష్,ప్రదీప్ సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయప్రకాష్,సతీష్ రెడ్డి, శివారెడ్డి, ఢిల్లీ రెడ్డి, అమర్నాథ్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని.. స్కూల్ బస్సులను సీజ్ చేయండి

### డిటిఓకు ఎస్ఎఫ్ఐ నేతల వినతి



**వనపర్తి, జూలై 1 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలో స్కూల్ బస్ ఫిట్నెస్ పై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని సోమవారం ఆర్టీవో కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి మానసకు ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు మద్యం సేవించి విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్నారని, తక్షణమే రవాణా శాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను తరలించే బస్సుల సామర్థ్యం పక్కాగా ఉండేలా చూడాలని, ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిట్నెస్ లేని బస్సులను వెంటనే సీజ్ చేయడంతో పాటు విద్యా సంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు అనుభవం, ఆరోగ్యంగా ఉండేవారిని తీసుకోవాలని, విద్యార్థుల భద్రత, రక్షణ ను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు, స్కూల్ బస్సులోను ఫిట్నెస్ గా ఉండే బస్సులోనే నడపాలని అన్నారు.స్కూల్ బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ తో పాటు ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సర్టిఫికెట్, ఫస్ట్ ఎయిడ్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సీట్లకు మించి విద్యార్థులు ఎక్కువగా ఉండకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీట్ల పరిమితికి కాకుండా విద్యార్థులను తరలిస్తే ప్రైవేటు స్కూల్ బస్సులను నిలిపివేసి అక్కడికక్కడే రోడ్లపై ఆందోళనలు నిర్వహిస్తామని, ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలకు ఎస్ఎఫ్ఐ నేతలు హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా కమిటీ సభ్యులు భరత్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

### వైద్యులు చింతోజు రాజారాం,శంకర్ లకు సన్మానం



**ముస్తాబాద్, జూలై 1 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పీపుల్స్ హాస్పిటల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్పొరేట్ స్థాయి వైద్యంతో తమ ప్రత్యేకత చాటుకుంటున్న పేదల డాక్టర్లు జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా మాత్రికేయ బృందంతో ముచ్చటించారు. 50 సంవత్సరాలుగా తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని లక్షకు పైగా ఆపరేషన్లు, వందల వైద్య శిబిరాలు సామాజిక కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పేద ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే తమ సంతోషంగా భావిస్తామని వెల్లడించారు. డాక్టర్లు చింతోజు రాజారాం చింతోజు శంకర్, డాక్టర్ అర్చన డాక్టర్ అశ్విన్ కుమార్లకు వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు పెన్నులు బుక్కుల పంపిణీ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పలు పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ చింతోజు శంకర్ పెన్నులు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు , కన్నతల్లి లాంటి ఉన్న ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ బృందం డాక్టర్ శంకర్ కు శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెన్షన్లు అందజేసిన టిడిపి నేతలు



**తిరుపతి, జూలై 1 (నిఘా న్యూస్):** టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 45వ వార్డులో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ అంద చేశారు, ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వృద్ధాప్య వికలాంగుల పింఛన్లను సకాలంలో ప్రజలకు అందజేయాలన్న ఆదేశాల మేరకు 45 వ వార్డు డివిజన్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అవ్వ తాతలకు, వికలాంగులకు పెన్షన్ లు సకాలంలో అందజేశామన్నారు. బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ 45వ వార్డు పరిధిలోని అవ్వ తాతలకు, వికలాంగులకు గత నెలలో మూడు రూపాయలు పెన్షన్, ఈ నెల నుంచి తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన నాలుగు వేల రూపాయల టెన్షన్ను కలిపి ఏడు వేల రూపాయలు పెన్షన్లు అర్హులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సెక్టార్ ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్ యూనిట్ ఇంచార్జ్ సత్తు మధుసూదన్ యాదవ్,టిడిపి బీసీ నాయకులు జగన్నాథం వార్డు ఇన్ చార్జీ, కార్యకర్తలు సుబ్రమణ్యం బాలరాజు, సూరిబాబు, వార్డు ఇన్చార్జి సుజాతమ్మ జయమ్మ,ఫాతిమా తదితరు టిడిపి నాయకులు సిబ్బందితో కలిసి స్థానిక వృద్ధులకు వికలాంగులకు పింఛన్లను అందజేశారు.

# సమిష్టి కృషితోనే లక్ష్య సాధన

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.అలేఖ్య



**హైదరాబాద్, జూలై 1 (నిఘా న్యూస్):** వైద్య విధాన పరిషత్ ఉన్నత అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలంటే వైద్య నిపుణులు, డాక్టర్లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది సమిష్టి కృషి చేస్తూ అనారోగ్య సమస్యలతో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఉంటేనే లక్ష్యాలను సునాయసంగా ఛేదించగలమని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అలేఖ్య స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలోని జంగమ్మెట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ అలేఖ్య, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ బిందుశ్రీ తో కలిసి ఆసుపత్రికి సందర్శించిన గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఆప్యాయతతో పలకరించి ఆరోగ్యం ను అనుసరించి ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. తల్లి శిశువు ఆరోగ్యమే తమ లక్ష్యంగా విధులు నిర్వహించడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు. ప్రతినెల 30 మంది గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయాలని తమ లక్ష్యం ఉంటే, అంతకుమించి ప్రతి నెల 50 మంది గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలకు అవసరాన్ని బట్టి స్కానింగ్, ఈసీజీ సేవలు అందిస్తున్నామని వివరించారు. అదేవిధంగా నవజాత శిశువులకు, చిన్నారులకు చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ ముఖీద్ నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. దంత సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు దంత వైద్య నిపుణులైన డాక్టర్ విజయలక్ష్మి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా డాక్టర్ విద్యశ్రీ ఓపి విభాగంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. డి సి హెచ్ అధికారిణి డాక్టర్ ఎ.సునీత ఆధ్వర్యంలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. వర్షాకాలం కొనసాగుతుంది. కావున గర్భిణీ స్త్రీలు ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షంలో తడవకుండా చూడడం కాచి చల్లార్చిన నీటిని త్రాగడం. బయటి ఆహారాన్ని నిషేధించాలన్నారు. ఎప్పటికప్పుడు వండిన వేడివేడి భోజనం భుజించడం ఉత్తమమైన మార్గమని సూచించారు. జ్వరం, దగ్గు, డయేరియా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ లను సంప్రదించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెల డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొంది, పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా, సమతుల్యంగా తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండి, అందరూ గర్భిణి స్త్రీలు సాధారణ ప్రసవాలు చేసుకుని పండంటి శిశువులను జన్మనిస్తారని ఆకాంక్షించారు.

## బస్తీలలో పర్యటించిన ఎమ్మెల్యే



**గోల్నాక, జూలై 1 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్, తులసి రామ్ నగర్ (లంక), న్యూ కమలా నగర్ బస్తీలలో సోమవారం అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తేవాల్సిందిగా ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.

## కాంగ్రెస్ నేతలపై బిఆర్ఎస్ ఫిర్యాదు



**పహాడీషరీఫ్, జులై 1 (నిఘా న్యూస్):** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఫ్లెక్సీని దిష్టి బొమ్మగా తయారు చేసి దహనం చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు డి.కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఇన్స్పెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ కాట్రగడ్డ వాసుబాబు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఆదిల్ అలీ మునుగుపాటి నవీన్, కాడమోని ప్రభాకర్ సుధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సంస్థల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



**హైదరాబాద్, జూలై 1 (నిఘా న్యూస్):** జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో త్రినిటీ విద్యాసంస్థలు, చౌటుప్పల్ వారి సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో 108 మంది విద్యార్థిని విద్యార్థులు మేము సైతం వైద్యులుగా సమాజానికి సేవలు అందిస్తామని ప్రతిన బూనారు. వైద్యుల వేషధారణలో ప్రముఖ నేచురోపతి వైద్యులు కేవై.రామచంద్ర రావు, డా.ఎన్.జి.పద్మ, డా.గున్న రాజేందర్ రెడ్డి, డా.యానాల ప్రభాకర్ రెడ్డి లాంటి విద్యావేత్తలు, పుర ప్రముఖులు, తల్లిదండ్రుల ముందు ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో చిన్నారి యానాల చైత్రిక రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ డా.ఉజ్జీని మంజుల, పురపాలక సంఘం ప్రథమ పౌరుడు అయిన వెన్ రెడ్డి రాజు, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు ప్రథమ పౌరుడు వెన్ రెడ్డి రాజు, మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, మహిళా మండలి అధ్యక్షురాలు రాధిక, కౌన్సిలర్ కాసర్ల మంజుల, ప్రిన్సిపాల్, డైరెక్టర్ డా.ఉజ్జీని మంజుల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం కాలనీ రోడ్డుకు మరమత్తులు చేపట్టాలి



**వనపర్తి, జులై 1 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీ రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. సోమవారం ఢిల్లీ వరల్డ్ స్కూల్ యాజమాన్యాన్ని కలిసి రోడ్డు మరమత్తు పనులు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం కాలనీ రోడ్డు మీదుగా ఢిల్లీ వరల్డ్ స్కూల్ బస్సులు వెళ్తుంటాయని, ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి రోడ్డు బురదమయంగా మారిందని వారన్నారు. ఈ రోడ్డుపై కాలనీవాసులతోపాటు స్కూల్ బస్సులు, ప్రైవేట్ వాహనాలు వెళుతుంటాయని, బురదగా మారడంతో రోడ్డుపై నడిచేందుకు కూడా రావడం లేదని వాపోయారు. ప్రజలు, వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. స్కూల్ యాజమాన్యం స్పందించి తాత్కాలికంగా శ్రీ చైతన్య స్కూల్ నుండి డబుల్ బెడ్రూం కాలనీ మీదుగా మూడవ బ్లాక్ వరకు ఉన్న రోడ్డును తాత్కాలికంగా మొరంమట్టి వేసి మరమ్మత్తు పనులు చేయాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మునీరుద్దీన్, మండ్ల రాజు ఎండి.నిరంజన్, సాయిలీల, ఉమ వినోద్, పెద్ద ఖాజా, ఏ. లక్ష్మి, కవిత రాజేశ్వరి చెన్నమ్మ, రేణుక, సుధాకర్ రెడ్డి, చందు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



**మేడ్చల్, జూలై 1 (నిఘా న్యూస్):** వైద్యుల దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పట్టణంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోడాక్టర్ ఆనంద్, ఇతర వైద్యులకు వాసవీ క్లబ్ మేడ్చల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మేడ్చల్ అధ్యక్షులు రమేష్ గుప్తా తాళ్ళపల్లి, సెక్రటరీ, గోలి లక్ష్మన్ గుప్తా, ట్రెజరీ, నాగేష్ గుప్తా తాళ్ళపల్లి, పూర్వ అధ్యక్షులు మందుమూల కృష్ణా మూర్తి గుప్తా, కలకుంట్ల సంతోష్ గుప్తా, నర్సింలు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్



**గడ్డిఅన్నారం, జూలై 1 (నిఘా న్యూస్):** గడ్డం అన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ లో కొనసాగుతున్న సీ సీ రోడ్డు నిర్మాణ పనులను బిజెపి కార్పొరేటర్ బద్ధం ప్రేమ ఈశ్వర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని పనుల్లో తప్పకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసే, స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైంది



**వైరా, జూలై 1 (నిఘా న్యూస్):** గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే నిర్వహించారు. గ్రేట్ విజన్ నూతన అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తికి ప్రాధాన్యత ఇతర వృత్తులకు లేదని అన్నారు. సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. వైద్యో నారాయణ అనే నానుడిని గుర్తు చేస్తూ భగవంతుడు మనిషికి జీవానిస్తే వైద్యుడు జీవానికి పునర్జన్మ అందిస్తారని సమాజంలో వైద్యున్ని దేవుడుతో సమానంగా చూస్తారని అందుకే ఎంతో ప్రాముఖ్యత ఉందని వారు అన్నారు. జోన్ చైర్మన్ ఉండ్రు వరలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ వృత్తి సమాజంలో దైవంతో సమానం అని అన్నారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ డాక్టర్ కాపా చంద్రకళ ప్రభుత్వ వైద్యురాలు తాత విజయలక్ష్మి లయన్స్ ఐ హాస్పటల్ డాక్టర్ రవిచంద్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్ రాయి సెక్రెటరీ జాలా పుల్లారావు కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ జాల మహాలక్ష్మి కే.గోపి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంబర్ పేటలో ప్రజావాణి

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన డీసీ




**అంబర్ పేట, జూలై 1 (నిఘా న్యూస్):** జీహెచ్ఎంసీ అంబర్ పేట్ సర్కిల్-16 కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతీ దివాకర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం అబిడ్స్ లోని అంబర్ పేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిసి పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని హిమాయత్ నగర్, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్ పేట్, బాగ్ అంబర్ పేట్ తదితర డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలను ప్రజావాణిలో తెలియజేసి తక్షణ పరిష్కారం పొందవచ్చని తెలిపారు. రోడ్లు, ప్యాచ్ వర్క్, వర్షపునీటి పైప్ లైన్,వీధి దీపాలు, పారిశుధ్యం, ఆక్రమ కట్టడాలు, ఆస్తిపన్ను, నిర్మాణాలకు అనుమతులు వంటి వాటితో పాటు జీహెచ్ఎంసీకి సంబంధించి ఇతర ఏవైనా సమస్యలు ఉన్నా ప్రజావాణి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఇందులో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత ఏఎంసీ రవీందర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీకాలం ముగిసిన ప్రజల్లోనే ఉండండి

### సుల్తానాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే



**పెద్దపల్లి, జూలై 1 (నిఘా న్యూస్):** పదవి కాలం ముగిసిన తర్వాత కూడా ప్రజల లోపలనే ఉంటూ ప్రజా సమస్యలను తీర్చేందుకు ముందుకు రావాలి. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సోమవారం సుల్తానాబాద్ మండల చివరి సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. తమ పదవీకాలం ముగిసిందని నాయకులు స్తబ్దతలో ఉండవద్దని, ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రతి అధికారితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని త్వరలోనే తీర్చనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సమస్య ఉందని,రెండు రోజుల క్రితం పెద్దపెల్లి నియోజకవర్గంలో సమావేశం నిర్వహించి వాటికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, జెడ్పిటిసి మునుపాల స్వరూపారాణి ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శన్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ పాఠశాలలో మరమ్మత్తు పనులు


- 15 లక్షలు అందజేసిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్



**మౌలాలి, జులై 1 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా మంజూరైన సిఎస్ఆర్ నిధులతో మరమ్మత్తు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ జనరల్ మేనేజర్స్ కే. శ్రీనివాస్, సిహెచ్ విశ్వనాథన్, కందుకూరి రవితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వస్తువుల ఏర్పాటుకు భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ముందుకు వచ్చి సహాయం చేస్తుందని, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనుల అంచనా విలువ 15 లక్షలు, ఈ నిధులతో పాఠశాల ప్రహరీ గోడ, నీటి పంపు, టాయిలెట్స్, మెయిన్ గేటు ఏర్పాటుకు ఉపయోగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సిబ్బంది, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, యాదగిరి వెంకటాచారి సుధాకర్, భూపతి అశోక్, ఉల్లెం బాలరాజు, కత్తుల రాజ్ కుమార్, కొయ్యడ జైపాల్ పూస రమేష్, గడియారం రామకృష్ణ, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి భూపాల్ గౌడ్ వసంతరావు, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో త్వరలో ఐటి హబ్ ఏర్పాటు

### మధిరలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా



**మధిర, జూలై 1 (నిఘా న్యూస్):** మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు సోమవారం ఆయన మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మధిర మండలం యండపల్లి గుట్ట వద్ద ఎంఎస్ఎమ్ఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ పనులకు శంకుస్థాపన చేస్తానని ఆయన వెల్లడించారు. మధిరలోని యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించడానికి ఎంఎస్ ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్ఎస్ఎంఈ పరిశ్రమలు పెట్టుకునే యువతకు ప్రభుత్వం నుంచి అనుమతులు, రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన తెలిపారు. ట్రెడిషనల్ వ్యాపారాన్ని పారిశ్రామికరణ చేసి ఉత్పత్తి వినియోగం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు ఇందిరా డైరీ ఏర్పాటు కసరత్తు నడుస్తున్నదన్నారు. పాల ఉత్పత్తి, ప్యాకింగ్, మార్కెటింగ్ ఇందిరా డైరీ నిర్వహించబోతుందన్నారు. స్థానికుల అభిప్రాయం మేరకే పట్టణంలో రహదారుల విస్తరణ కార్యక్రమం ఉంటుందన్నారు. రహదారులు వెడల్పు విషయంలో ఆ ప్రాంత ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.

# పదేళ్లలో 200 బొగ్గు గనులు ప్రైవేటు పరం

### సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలని ధర్నా



**పెద్దపల్లి, జూలై 1 (నిఘా న్యూస్):** బొగ్గుబావుల వేలాన్ని ఆపి సింగరేణికి బొగ్గుబావులను కేటాయించాలని గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ వేల్పుల కుమారస్వామి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యం రావు, ఐద్వా జిల్లా కార్యదర్శి మహేశ్వరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గణేష్, ఎస్.ఎఫ్.ఐ.జిల్లా అధ్యక్షులు సందీప్, డి.వై.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు సాగర్, పట్నం కార్పొరేషన్ కార్యదర్శి తిరుపతి లు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బొగ్గు గనులు వేలం వేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ వేలం పాటలో సింగరేణి యాజమాన్యం పల్గొనవద్దని ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై సింగరేణికి బొగ్గు గనుల తవ్వకాల కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు అసెంబ్లీ తీర్మానం కూడా చేయాలని అన్నారు. సింగరేణి ప్రైవేటు పరం అయితే కార్మికులకు ఎలాంటి చట్టాలు గానీ, హక్కులు గానీ అమలు కావని అన్నారు. దీంతో పాటు సింగరేణి పరిసర ప్రాంతాలు, ప్రజల జీవన విధానం కూడా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. నరేంద్ర మోడీ కేవలం తన జేబు సంస్థలుగా ఉన్న ఆదాని,అంబానీ లాంటి వారికి దేశ సంపదను దోచి పెట్టడమే మోడీ ప్రస్తుతం చేస్తున్న ప్రయత్నం అని అన్నారు. ఇప్పటికే గడిచిన పదేళ్ల కాలంలో సుమారు 200 బొగ్గు గనులు ప్రైవేటు వారికి అప్పచెప్పారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,సింగరేణికి బొగ్గు గనుల తవ్వకాలు అప్పచెప్పాలని లేని పక్షంలో బొగ్గు గనుల వేలంకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను ఏకం చేసి భవిష్యత్తులో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రామాచారి, జ్యోతి, శంకర్, నర్సయ్య,లక్ష్మారెడ్డి, నాగమణి, కృష్ణ,సతీష్,క్రాంతి, శంకర్, సురేష్, మల్లేష్,కనుకయ్య, దీప,హమీద, మహేశ్వరి, భాగ్య,అనూష, మౌనిక, ఫైమొద, బానయ్య,లక్ష్మి,యమునతో పాటు 50 మంది పాల్గొన్నారు.

# గ్రామాలలో పర్యటించిన కాంగ్రెస్ నేతలు



**పాలకుర్తి, జూలై 1 (నిఘా న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యల గురించి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలోని వివిధ కాలనీలను సందర్శించి అక్కడ ఉన్న తీవ్రమైన కరెంటు లైన్ పూర్తిగా ఇండ్ల మీద నుంచి పోవడం గమనించారు. వ్యవసాయ భూముల వద్దకు పోయే దారిని గ్రామ పంచాయతీ భవనము పరిశీలించడం, డబుల్ బెడ్ రూమ్ ల రోడ్లను గ్రామంలో గత ఆరు సంవత్సరాల నుండి పింఛన్లు మంజూరు కోసం ఎదురు చూస్తున్న అర్హులను ఎంపిక చేయడం గ్రామంలో సైడ్ కాలువ నిర్మాణం గురించి మంచినీటి సమస్య గుర్తించడం హనుమాన్ గుడి దగ్గర నుండి కేశపూర్ వరకు రోడ్డు నిర్మాణం గురించి వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం అదేవిధంగా చర్చి నిర్మాణం చేయుట కోసం పోచమ్మ గుడి నిర్మాణం కోసం ఈ విధంగా అన్ని సమస్యలను గ్రామ ప్రజల సమక్షంలో తెలుసుకొని వాటిని శాసనసభ్యులు ఇన్చార్జ్ కి తెలియజేసి వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ విధంగా ముందుకు వెళ్లాలి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాలు ప్రజలలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి అన్న విషయాలపై సమావేశంలో చర్చించుకోవడం జరిగింది. మరోసారి పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎక్స్ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులుమంగఅంజయ్య,కాంగ్రెస్నాయకులు శ్రీశైలం సాయిలు అనిల్, శోభన్,బాబు గడ్డం బాబు సోమయ్య తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### కలెక్టర్ కు ఏఐఎస్ఎఫ్ నేతల ఫిర్యాదు




**పెద్దపల్లి, జూలై 1 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామం పొత్కపల్లి మండలం ఓదెలలోని వశిష్ట పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. వశిష్ట పాఠశాల పేరు మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్తు లైన్ తీసుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో, బుక్ స్టాల్స్ లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టానుసారంగా లాభార్జన ధ్యేయంగా పెట్టుకుని అక్రమంగా పాఠ్యపుస్తకాలు డ్రెస్సులు, టై, బెల్ట్ సంబంధిత స్టేషనరీ లాంటివి అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ దందాగా మారుస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ మాధవికి ఎన్నిసార్లు వినతి పత్రాలతో విన్నవించుకున్నప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని మరియు జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాల దందాను అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గద్దల సిద్ధార్థ, రోషన్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గణాంక దర్శిని ఆవిష్కరించిన కలెక్టర్



**సంగారెడ్డి, జూలై 1 (నిఘా న్యూస్):** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా గణాంకా దర్శిని ఎంతగానో ఉపయోగ పడుతుందనీ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా గణాంక దర్శిని-2023 పుస్తకాన్నిఆవిష్కరించారు. ఈసందర్భముగా ఆమె మాట్లాడుతూ 2024లో, సుస్థిర అభివృద్ధి సూచీలను సాధించే క్రమంలో దేశం ఆర్థిక స్వావలంబన సాధించడానికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న వివిధ ఆర్థిక పరమైన,విధాన పరమైననిర్ణయాలకు, సంక్షేమ పథకాల అమలుకు ప్రస్తుత గణాంకాల అవసరాలు వాటి సేకరణ, విశ్లేషణ, ఆవిష్కరణలను ప్రతిబింబించే అంకితమైన ఇతివృత్తంతో ఈ వేడుక ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించు కున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా గణాంక దర్శిని-2023 పుస్తకంలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం విద్య, రవాణా,కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ప్రజా ఆర్థిక వ్యవస్థ, సామాజిక భద్రత మొదలగు అంశాల సంపుటివిద్యా వేత్తలకు, పరిశోధకులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రతి ఒక్కరికీ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అధనపు కలెక్టర్ మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ రాణి ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి సహాయ సంచలకుల కోట్య నాయక్ ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు




**వనపర్తి, జూలై 1 (నిఘా న్యూస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం మండ్ల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 10న దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరుతూ కార్మికుల కోరికల దినాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిఐటియు అనుబంధ సంఘాలన్నీ కలిపి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. బొగ్గు గనులకు వేలం వేయడాన్ని నిలిపివేయాలని, సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, బుచ్చమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు తీగలతో దిన దిన గండమే

### బిఖ్యా తండాలో పూరి గుడిసెపై తీగలు



**కారేపల్లి, జూలై 1 (నిఘా న్యూస్):** కరెంటు తీగలే యమపాశాలుగా మారుతున్నాయని కుటుంబం ప్రతిరోజు బిక్కుబిక్కుమంటున్న సంఘటన కారేపల్లి మండలం, బిఖ్యా తండాలో చోటు చేసుకుంటుంది. బానోతు సురేష్ పూరిగుడిసె పైనుండి కొన్నేళ్ల క్రితం విద్యుత్తు అధికారులు 11 కెవి తీగలను లాగారు. ఆ సమయంలో కుటుంబం ముందస్తు భయాందోళనలను పసిగట్టి తీగలు వేయకూడదని ఆవేదన వ్యక్తం చేసినా అధికారులు పట్టించుకోలేదు. గాలి,వర్షాలు వస్తే వణుకే పూరి గుడిసె పైనుండి విద్యుత్తు తీగలు లాగడంతో చిన్నపాటి గాలి వీసిన సురేష్ కుటుంబం బిక్కుబిక్కుమంటూ గుండెల్లో గుబులు కలుగుతుంది. అంతేకాక విద్యుత్తు తీగలతో సురేష్ కుటుంబం స్వల్పకాలిక ప్రమాదాల బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. సమస్యను వివరించి అధికారులను వేడుకుంటున్న మండలం నుండి మొదలు జిల్లా అధికారులు పట్టించు కోవడంలేదని కుటుంబ సభ్యులు ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా సమస్యపై అధికారులు కన్నేసి ఈ విద్యుత్ తీగలను ఇల్లు లేని ఖాళీ ప్రదేశాల నుండి మారిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ సంఘటన విషయమై ఏ ఈ విజయ్ కుమార్ ను వివరణ కోరగా తాను కారేపల్లి మండలంలో డ్యూటీ చేసే సమయంలో ఏర్పాటు చేయలేదు. బాధితుడు ప్రభుత్వానికి చాలానాలు, నగదు కడితే అటు నుండి తీగలు మార్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

## డయేరియా వ్యాధిపై హెల్ప్ లైన్ ఏర్పాటు



**తిరుపతి, జూలై 1 (నిఘా న్యూస్):** త్రాగునీటి కాలుష్యం వలన కలిగే డయేరియా వ్యాధిపై ప్రజల నుండి వచ్చే పిర్యాధుల కోసం అదేవిధంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల పిర్యాధు, సహాయం కోసం హెల్ప్ లైన్ నంబర్ 0877-2256766 ను ప్రారంభించినట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగర ప్రజలు డయేరియా సంబందిత పిర్యాధులను, ఎక్కడైన నీరు కలుషితం అయినట్లు తెలిసినా, త్రాగునీటిలో డ్రైనేజి కలుస్తున్నట్లు తెలిసినా 24 గంటల పాటు పని చేసే హెల్ప్ లైన్ కు ఫోన్ ద్వారా పిర్యాధులను తెలుప వచ్చునని, ఇందుకోసం మూడు షిఫ్టుల చొప్పున తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.జూలై 10వ తేది వరకు పిర్యాధులను తెలుప వచ్చుని కమిషనర్ అదితిసింగ్ తెలిపారు.

## బీజేపీ కార్యకర్తకు ఆర్థిక సహాయం



**వలిగొండ, జూలై 1 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం సభ్యులు,బీజేపీ కార్యకర్త జోర్క వెంకటేశం గత కొంతకాలంగా అనారోగ్య పాలై ఒక కాలు తీసివేయడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ వారిని పరామర్శించి వారికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ,బిజెపి జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ బిజెపి మండల ఉపాధ్యక్షులు డోగుపర్తి సంతోష్ దయ్యాల వెంకటేష్, కార్యదర్శి మందుల నాగరాజు, బీజేవైఎం భువనగిరి అసెంబ్లీ కోకన్వీనర్ బుంగమట్ల మహేష్.బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రేగూరి అమరేందర్, మైసోల్ల మచ్చ గిరి ,బీజేవైఎం మండలాధ్యక్షులు రంజిత్ రెడ్డి కీర్తి వెంకటేశం మాటూరి శివకుమార్ బర్ల మల్లేష్ గుండా సందీప్ కుమార్, రేగు శ్రీధర్ ఆవనగంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి

### నార్సింగి మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ



**రాజేంద్రనగర్, జులై 1 (నిఘా న్యూస్):** శ్మశానవాటికలను అధునాతన పద్ధతిలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ వెల్లడించారు. మంచిరేవుల వీరశైవలింగాయత్ గ్రేవీ యార్డ్స్‌లో ఆమె సోమవారం బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచిరేవులలోని వీరశైవలింగాయత్ గ్రేవీయార్డ్స్‌లో మెరుగైన వసతుల కల్పకు పాటుపడుతున్నామన్నారు. ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లంకల పద్మవీరరెడ్డి,కోటిగారి ఉషారాణి, డిఈ నర్సింహ్మరాజు,వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్, అరుణ్,మాజీ వార్డు సభ్యులు దామోదర్‌రెడ్డి, స్థానికులు విశ్వనాథ్, వినోద్,బబ్లు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రజనీ ప్రవీణ్ కు వాస్తు పండిత్ అవార్డు



**వరంగల్, జూలై 1 (నిఘా న్యూస్):** హనుమకొండ బాల సముద్రం ప్రాంతా నికి చెందిన ఆకుల రజని ప్రవీణ్ కుమార్ వాస్తు పండిత్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిరిట్యుయల్ ఆస్ట్రాలజీర్స్. వెల్ఫేర్ ట్రస్ట్ విలుపురం. తమిళనాడు లో సోమవారం అవార్డు ప్రధానం చేశారు. ఈ సంస్థ వారు ఆకుల రజనీ ప్రవీణ్ కుమార్ ను ఎంపిక చేసి వాస్తు అవార్డు శాలువాతో సత్కరించి షీల్డ్ బహుకరించి అవార్డు అందజేశారు గత 30 సంవత్సరాల నుండి వాస్తు పండితులుగా జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఇంజనీర్ హత్య కేసు ఛేదించిన పోలీసులు

### వివరాలను వెల్లడించిన ఇన్స్ పెక్టర్ హరి కిషన్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 1 (నిఘా న్యూస్):** సివిల్ ఇంజనీర్ హత్య కేసును నార్సింగి పోలీసులు ఛేధించారు. ఈ కేసులో ఒక మహిళ,ఒక పురుషుడిని నార్సింగి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నార్సింగి ఇన్స్పెక్టర్ జి.హరికిష్ణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గోల్కొండ చోటా బజార్ ప్రాంతానికి చెందిన సయ్యద్ హిదాయత్ ఆలీ(31)సౌదీలో సివిల్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. గత 20 రోజుల క్రితం తను గోల్కొండ ప్రాంతానికి వచ్చాడు. ఇదే ప్రాంతంలో సీమా బేగం(24)తన భర్త, కుటుంబ సభ్యులతో కలిసి ఉంటుంది. ఈమేకు ఫలక్‌నూమా ప్రాంతానికి చెందిన సయ్యద్ అమీర్(29)తో గత రెండు సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగుతుంది. ఇదిలా ఉండగా సయ్యద్ హిదాయత్ ఆలీ సీమా బేగంను తనతో రిలేషన్ మెయింటైన్ చేయమని కొన్ని రోజులుగా వేధిస్తున్నాడు. ఇదే విషయాన్ని ప్రియుడు సయ్యద్ అమీర్‌కు తెలపడంతో కలుద్దామని చెప్పి సయ్యద్ హిదాయత్ ఆలీని పిలిచి హత్య చేయాలని పథకం వేశారు. ఇందులో భాగంగానే గత నెల 29వ తేదీన ఉదయం హిదాయత్ ఆలీ,సీమా బేగంలు ఇద్దరు ఏపీ27ఏ డబ్ల్యుఎం 2772 నంబర్ గల క్వాలిస్ వాహనంలో నార్సింగి మంచిరేఉల ప్రాంతంలోని గ్రీన్ లాండ్స్ లోని ఓ కాలి స్థలం వద్దకు వచ్చారు. వీరు కారులో వస్తున్న సమయంలో సయ్యద్ అమీర్ వెనకాల బైక్‌పై వీరిని ఫాలో అయ్యాడు. నిర్మాణుష ప్రదేశానికి చేరుకోగానే సయ్యద్ అమీర్ సయ్యద్ హిదాయత్ ఆలీతో గోడవకు దిగాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న చుట్టు ప్రహరీ గోడ,సర్కారీ తుమ్మ చెట్లతో ఉన్న ప్లాట్‌లోకి సయ్యద్ హిదాయత్ ఆలీని తీసుకువెళ్లి తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణ రహితంగా పొడిచి దాడి చేశాడు. ఈ దాడిలో హిదాయత్ ఆలీ అక్కడికక్కడే మృతి చెందాడు. తనంతరం సయ్యద్ అమీర్,సీమా బేగంలు వారి బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తును ప్రారంభించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి హత్య చేసిన నిందితులను గుర్తించారు. సోమవారం వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ప్రయాణికుల సౌలభ్యమే ప్రభుత్వ లక్ష్యం

### షాద్ నగర్ లో తొమ్మిది బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**షాద్ నగర్, జూలై 1 (నిఘా న్యూస్):** నిరుపేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు నిత్యం రవాణా సదుపాయాన్ని కల్పించే ఆర్టీసీ బస్సులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొత్త ఉషస్సులను సంతరించుకుంటున్నాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణం నుంచి వివిధ గ్రామాలకు నూతనంగా 9 బస్సులను సోమవారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక బస్ డిపోలో వాటర్ ప్లాంట్ ను ప్రయాణికుల కోసం ఏర్పాటు చేశారు. దీనిని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 17 బస్సులు డిపోలకు కొత్తగా ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ప్రస్తుతం 9 బస్సులు వచ్చాయని ఆయన వెల్లడించారు. మిగతా బస్సులు సిద్ధంగా ఉన్న డిపోలో తగిన సిబ్బంది లేనందున కొంత జాప్యం జరిగిందని వెల్లడించారు. గతంలో రద్దయిన బస్సులను పునరుద్ధరించడంతో పాటు కొత్త రూట్లో ప్రయాణికుల కోసం బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. డిజిల్ ఆటోలలో ప్రయాణం వల్ల ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురై ఇబ్బందుల పాలవుతున్నారని, ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో స్వేచ్ఛగా ప్రయాణం చేయాలని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది డిపోలో బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గది లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నేను తగిన విదంగా స్పందిస్తూ త్వరలోనే గదిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రయాణికులకు తగిన షెల్టర్లు లేకపోవడం వల్ల ఎండలో బస్సుల కోసం ఇబ్బంది పడవలసి వస్తుందని పాత్రికేయులు దృష్టికి తీసుకురాగా, రెండు నెలల్లో ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిత్యం పనుల మీద వెళ్లే ఉద్యోగులు, కార్మికులు, కూలీలు అదేవిధంగా చదువుల కోసం వెళ్లే విద్యార్థుల సౌలభ్యం కోసం అన్ని రూట్లలో బస్సులు నడిపేలా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. షాద్ నగర్ పరిధిలో వివిధ గ్రామాలకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయం ఎలా ఉందో పరిశీలించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బస్సు ప్రయాణం చేశారు. తోటి ప్రయాణికులతో ముచ్చట్లు పెట్టి సమస్యలపై అనేక విషయాలు మహిళల నుండి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల ఏలా ఉంటుందని వారీ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని వారు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం తద్వారా సమాజం బాగుపడుతుందని వారితో ముచ్చటించారు. బస్సు ఎక్కిన ఆయన షాద్ నగర్, లింగారెడ్డిగూడెం, చంద్రయన్ గూడా, నందిగామ, విజయలక్ష్మి, కొత్తూరు, తీగాపూర్, ఫాతిమాపూర్, చేగూర్ గ్రామాల మీదుగా ఆయన ప్రయాణం చేశారు. ఎప్పటినుంచో బస్సు సదుపాయం కావాలని కోరుతున్న కన్హ భక్తుల కోసం కూడా ఆయన బస్సు సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషతోపాటు, స్థానిక నేతలు జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, అందే మోహన్ లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఔటర్ నిర్మాణానికి 450 కోట్లు

### కొత్తగూడెం అభివృద్ధికి మరో 72.86కోట్లు

### నగరాలకు ధీటుగా కొత్తగూడెం అభివృద్ధి



**కొత్తగూడెం, జూలై 1 (నిఘా న్యూస్):** కొత్తగూడెం పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కారంకోసం రూ.128.48కోట్లు,విద్యానగర్ కాలనీలో డ్రైన్ల నిర్మాణానికి రూ.4కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన చేసుకున్న అనతికాలంలో ఔటర్ రింగు రోడ్డు నిర్మాణానికి రూ.450కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఇతర అభివృద్ధి పనులకు మరో రూ.72.86కోట్ల మంజూరు లభించిందని ఇది కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. సిపిఐ జిల్లా కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు అనిశెట్టిపల్లి జాతీయ రహదారి 930పి నుంచి పాల్వంచ వరకు సర్వారం సర్వారం, రామవరం, జగన్నాధపురం మీదుగా 30వ జాతీయ రహదారిని కలుపుతూ 25కిలోమీటర్ల ఔటర్ రింగు రోడ్డు రహదారి నిర్మాణానికి రూ.450కోట్లు మంజూరయ్యాయని, ఈ రహదారి నిర్మాణంతో జంట పట్టణాలకు ట్రాఫిక్ సమస్య పూర్తిగా తీరనుందని అన్నారు. భద్రాచలం పట్టణం వద్ద విజయవాడ-జగ్దల్పూర్ 30వ జాతీయ రహదారిని సుమారు 7 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఎదురుగా పాదచారులు దాటుటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.64కోట్ల మంజూరు లభించిందని అదేవిధంగా విజయవాడ-జగ్దల్పూర్ 30వ జాతీయ రహదారిలో కిన్నెరసాని నదిపై వంతెన నిర్మాణానికి రూ.20.22 కోట్లకు మంజూరు లభించిందని తెలిపారు. మంజూరైన పనులు పూర్తయితే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు నగరాలకు ధీటుగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. గడిచిన ఏడునెలల్లోనే కొత్తగూడెం నియోజకవర్గానికి వివిధ పథకాల రూపంలో కోట్లాది రూపాయల నిధుల వర్షం కురిసింది, ఇదే స్ఫూర్తితో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేవిదంగా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మంత్రివర్గం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తోందని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కే సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కొండా వెంకన్న, టిడిపి జిల్లా నాయకులు నల్లమల వేణు, శరత్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నూనావత్ గోవిందు, యూసుఫ్,నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల డాక్టర్.విశ్వేశ్వర్ రెడ్డి.. డాక్టర్స్ డే సందర్భంగా సన్మానం



**వనపర్తి, జులై 1 (నిఘా న్యూస్):** ప్రజలకు సేవ చేయాలన్న అంకితభావం, చిత్తశుద్ధి ఉంటే ఎంత పెద్ద సమస్యైనా దానికి అడ్డుకాబోదు అనడానికి ఆయనే ప్రత్యక్ష ఉదాహరణ ఆయనో పేదల డాక్టర్ అంతకుమించి మనసున్న డాక్టర్,ఆయనే డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి. డాక్టర్స్ డే సందర్భంగా తన దగ్గర పనిచేస్తున్న కాంపౌండర్లు, నర్సులు పుష్ప గుచ్ఛాలు, శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వనపర్తి పట్టణ ప్రాంతం అయినటువంటి గాంధీచౌక్ లో ఆసుపత్రి ఏర్పాటు చేసి తన ఎంతమంది కంపౌండర్ల కు జీవన ఆధారంగా చూపించారు. గ్రామీణ వైద్యశిఖామణి అని భావితరాల వైద్యులకు ఓ నిఘంటువు. ఆయన జీవితం ఓ రోల్ మోడల్. ఎందరెందరో డాక్టర్లకు ఆయన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. వారు ఆయువు ఆరోగ్యాలతో ఉండి తమ వైద్య సేవలు కొనసాగించాలని దేవుని వేడుకున్నట్టు పేర్కొన్నారు. ఒక్కొక్కర్నీ లోపలికి పిలిచి, ఒంట్లో బాధను శ్రద్ధగా ఆలకించి, బిళ్ళలో గొట్టాలో టానిక్కులో సూదిమందో ఇచ్చి 'ఏం పర్వాలేదు, తగ్గిపోతుంది' అనే ధైర్యవచనంతో బయటకు పంపే డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి. పేద మధ్యతరగతి పాలిట దేవుడు అని పేదల ప్రాణదాతగా మొండిజబ్బులు నయం చేసే అనుభవశీలి అన్నారు. రోజుకు వందల మంది పేషెంట్లకు తన సేవలను అందిస్తూ కొంతమందికి ఉచిత వైద్యంతో పాటు మందుల సహాయం కూడా అందించే వ్యక్తి. సంపాదన అంటే తెలియని డాక్టర్ గా ఎంతోమంది డాక్టర్ల దగ్గర పేరు ప్రతిష్టలు పొందినారు. కొంతమందికి ఆర్థికంగా చదువు చదవలేను అనే కోణంతో వస్తే చదువుకు కావలసినంత తన వంతు సహాయం చేసి ఎంతోమందికి వైద్యులు గా తయారు చేయించారు. 40 సంవత్సరాలకు పైగా గ్రామీణ ప్రజలకు అవిశ్రాంత వైద్యసేవలను అందిస్తున్న మహోన్నత వైద్యులుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బందితో పాటు కొంత మంది పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు సిపిఎం పోరుబాట




**వలిగొండ, జూలై 1 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం ప్రొద్దుటూరు లింగరాజు పల్లి గ్రామాల మధ్యన ప్రజలకు రైతాంగానికి ఇబ్బందులకు గురి చేస్తున్న మట్టి రోడ్డును వెంటనే బీటి రోడ్డుగా మార్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 1 నుండి 30వ తేదీ వరకు చేపట్టిన పల్లె పల్లెకు సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పొద్దుటూరు గ్రామంలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గ్రామంలోని రైతాంగం తమ పొలాల వద్దకు వెళ్లే పొద్దుటూరు-లింగరాజు పల్లి గ్రామాల మధ్యన మూడు కిలోమీటర్ల మేర ఉన్న మట్టి రోడ్డు గుంతల మాయమై తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నిత్యం ఈ రోడ్డువెంట వందలాది మంది ప్రజలు,రైతులు ప్రయాణం చేస్తుంటారని వెంటనే మట్టిరోడును బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రొద్దుటూరు నుండి వర్కట్ పెల్లికి వెళ్లే మూసి వంతెనపై గల తాత్కాలిక బ్రిడ్జిపై నూతన బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రొద్దుటూరు నుండి వర్కట్ పల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేకమంది పేదలకు నేటికీ రేషన్ కార్డులు లేవని గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక పోవడంతో తమ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డులు లేని కుటుంబాల అందరికీ నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు నుండి భీమ లింగం వరకు భీమ లింగం కాల్వ కట్టపై గల మట్టి రోడ్డు అధ్వానంగా మారిందని పొద్దుటూరు నుండి భీమలింగం వరకు రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరారు. ప్రొద్దుటూరు గ్రామంలో గల ఏనె గుట్టను ప్రభుత్వం తొలగించి రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, సిపిఎం శాఖ కార్యదర్శి పలుసం లింగం, సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి పెద్ద బోయిన నరసింహా నాయకులు గడ్డం సుదర్శన్, బత్తుల పురుషోత్తం, నర్సింహా, ముత్యాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్యులు దేవతామూర్తుల ప్రతిరూపాలు



**ఖమ్మం టౌన్, జూలై 1 (నిఘా న్యూస్):** పెవిలియన్ గ్రౌండ్ లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు. దేవతామూర్తుల ప్రతిరూపాలే వైద్యులని, వైద్యో నారాయణ హరి అంటారు. అందువల్ల వైద్యులను గౌరవించాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు ఉదయం పెవిలియన్ గ్రౌండ్ లో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య, డాక్టర్ పేర్ల ఆదిశంకర్ రావు, డాక్టర్ పేర్ల శోభాదేవి, కాకుమాని నర్సింహారావు, శ్రీరాములు, శ్రీనాథు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొండమీది వెంకట్, సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, నర్సింహారావు, దామోదర్ రెడ్డీ కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు విజకుమార్, పులగర భాస్కర్ రావు, దామోదర్ రెడ్డి, హరిబాబు ,అమిర్ అలీ, వెంకట్ బాబు, రామనాధం, శౌంఠి వెంకట్,అంబాల వెంకటేశ్వర్లు, వేణు, జ్యోతి, మంగ,రమ, సవిత తదితరులు పాల్గొన్నారు.



**గుండ్ల పోచంపల్లి పట్టణ మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్ జన్మదిన వేడుకలకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్, మున్సిపల్ కౌన్సిలర్స్ సాయిపేట శ్రీనివాస్ కురుమ, కౌడే మహేష్ కురుమ,జాకట దేవరాజ్,పెంజర్ల స్వామి యాదవ్, నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి,నారెడ్డి రవీందర్ రెడ్డి,బత్తుల మధుకర్ యాదవ్, పానుగంటి రవీందర్,సాయిపేట మల్లేష్ కురుమ,సురేష్, కనకాల శివ కుమార్, రాజు, దుర్గం వెంకటేష్ ముదిరాజ్,రాజశేఖర్ రెడ్డి,ఉదండపురం సత్యనారాయణ, మహేష్, వాసు, బబ్లూ,దుర్గం శివ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.**

*-మేడ్చల్, జూలై 1 (నిఘా న్యూస్):*

## విధి నిర్వహణలో ఏఆర్ పోలీసుల కృషి అభినందనీయం

### రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



**హైదరాబాద్, జూలై 1 (నిఘా న్యూస్):** అంబర్ పేటలోని సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రెన్యూవెట్టెడ్ వాటర్ ప్లాంట్, డాగ్ కెనాల్, ఎల్ఎంవి హైడ్రాలిక్ లిఫ్టింగ్ మిషన్ ను రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి సోమవారం ప్రారంభించారు. అనంతరం అధికారులతో కమీషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ప్రమోషన్లు, బదిలీలలో సిబ్బంది పనితీరుతో పాటు, ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని కూడా దృష్టిలో ఉంచుకుని తగువిధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్ విభాగంలో పనిచేయాలనే కోరిక ఉన్న అందరికీ సీనియారిటీ వారీగా అవకాశం కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఏఆర్ విభాగపు సిబ్బంది సంక్షేమం కోసం మెడికల్ క్యాంపుల నిర్వహణ, ఉచిత రోగ నిర్ధారణ పరీక్షల వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డిసిపిలు శ్యామ్ సుందర్, వెంకటరెడ్డి, వినోద్ కుమార్ ఏసీపీలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గౌరీ దేవి పేటలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ



**ఎటపాక, జూలై 1 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ మే జూన్ మూడు నెలల బకాయితో పాటు జులై 4 వేల పెన్షన్ మొత్తం కలిపి 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందని కూటమి నాయకులు అన్నారు. గౌరీదేపేట గ్రామంలో వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు సర్పంచ్ ఉలవల శివ కనకరాజు ఉప సర్పంచ్ మడకం నరసింహారావు గ్రామ కార్యదర్శి అమరవరపు రాము చేతులు మీదుగా పెన్షన్ సోమవారం నాడు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వితంతులు మహిళలు వృద్ధులు చాలా ఆనందంగా ఉన్నారని గత ప్రభుత్వంలో పెంచిన పెన్షన్ వేయి రూపాయలకు ఇవ్వడం కోసం నాలుగు దఫాలుగా పెంచారని కానీ ఈ ప్రభుత్వంలో 1000 రూపాయలు పెన్షన్ ను అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెలలోనే వెయ్యి రూపాయలు పెంచి భారతదేశ చరిత్రలోనే ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకుల మితాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి గ్రామ కార్యదర్శి చంద్రు రాజా వసంతాల ప్రదీప్ కుమార్, బుడగం హరినాథ్ ఆకుల కొండయ్య, ఆకుల పుల్లారావు, అల్లాడ రమేష్ మేటికోటి విజయకుమార్ మేటికోటి శ్రీనివాసరావు అమరవరపు లక్ష్మణరావు, అమరవరపు, కిషోర్ గొల్లపల్లి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పింఛన్ల పండగ



**భీమిలి, జూలై 1 (నిఘా న్యూస్):** స్వతంత్ర నగర్ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు విచ్చేశారు. స్థానిక టిడిపి నాయకులు లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి పెన్షన్ పంపిణీ ఉదయం 6 గంటల నుంచి లబ్ధిదారులు ఇళ్ళకు వెళ్లి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పెన్షన్ అందజేశారు.




**తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి మహిళా నాయకురాలు రేవతి మహిళా కార్యకర్తలు శాలువాలు కప్పి కప్పి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.**

*-తిరుపతి, జూలై 1 (నిఘా న్యూస్):*

# అప్పులు చేయండి.. ఎన్నికల్లో గెలవండి

- జడ్పిటిసిలు రెండు కోట్లు ఖర్చు చేయాలి
- సర్పంచులు 10 నుండి 20 లక్షలు ఖర్చుపెట్టాలి
- ఆ పై నేను చూసుకుంటా..!
- నాకు చేతనైనంత సహాయం చేశా
- నిస్వార్థ సేవలతో ప్రజల మెప్పు పొందాలి
- ఘనంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం
- మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జూలై 1(నిఘా న్యూస్):** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థ సేవలు అందించాలని మాజీ ఎమ్మెల్యే టి పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.సోమవారం మల్కాపూర్ వేంకటేశ్వర ఫ%శీ%క్షన్ హాలో నూతన అత్మ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రాష్ట ఇండస్ట్రియల్ కార్పోరేషన్ చెర్మేన్ నిర్మల రెడ్డి చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్బంగా 24 మందితో కమిటీ సభ్యులను ప్రమాణం చేశారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అత్మ కమిటీ రైతులకు మేలైన సేవలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం రెండు లక్షల రుణమాఫీ ఏకకాలం చేపట్టనున్నాదని అన్నారు. ప్రజలకు నిస్వార్థ సేవలు అందించిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో జెడ్పీటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సూచించారు. జెడ్పీటిసిలుగా పోటీ చేసే నాయకులు రెండు కోట్లు ఖర్చు చేసయినా గెలువాలని పేర్కొన్నారు.సర్పంచులు 10 నుంచి 20 లక్షలు ఖర్చు పెట్టుటకు వెనకడుగు వేయరాదని తెలిపారు. నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీ లల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని అందరు కలిసి గట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. నిర్మల అందుబాటులో ఉంటరాని ముఖ్య నాయకులు కూర్చొని సమస్యలు పరిష్కారించు కోవాలనీ సూచించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బెస్త కులం నాయకుడు కూనా సంతోష్ ను ప్రకటి స్తూన్నని తెలిపారు. సదాశివపేట మున్సిపాలిటీ అభ్యర్థి తరువాత ప్రకటిస్తానని తెలిపారు. కొండాపూర్ జెడ్పీటీసీగా శ్రీకాంత్ రెడ్డి కంది జెడ్పీటీసీ గా ఆరుట్ల గ్రామంకు చెందిన రఘు ఉంటారని తెలిపారు. ఎంత ఖర్చుఐన వెనుకడుగు వేయరాదని సూచించారు. గ్రామ సర్పంచ్ విషయంలో ఒక్కో అభ్యర్థి 10 నుంచి 20 లక్షలు పెట్టు కోనీ గెలిచి రావాలని తెలిపారు. కాంగ్రెస్ కర్యక్తలో నూతన జోష్ నింపడం అందరిలో ఆసక్తిని పెంచింది. కానీ సంగారెడ్డి అభివృద్ధి కోసం ఏమి పనులు ప్రభుత్వం నుంచి తెస్తానని తెలుపక పోవడం విశేషంగా కార్యకర్తలు చర్చించు కోవడం విశేష పరిణామంగా ఉంది. అధికార ప్రభుత్వంలో ఏమి పనులు చేపట్టాలో తెలియడం లేదని కార్యకర్తలు పేర్కొనటం విశేషం. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సాడకుల కుమార్ వైస్ చైర్మన్ కంది కృష్ణ కాంగ్రెస్ పార్టి నాయకులు చేర్యాల అంజ ననే యులుబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డాక్టర్ల దురుసు ప్రవర్తన

- ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- ఫిర్యాదుల పుస్తకాన్ని ఏర్పాటు చేయాలి
- ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు



**వనపర్తి, జులై 1(నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు నా ఆరోగ్యం చూపించుకునేందుకు వెళితే డాక్టర్లు నన్ను అవమానించి దురుసుగా ప్రవర్తించారని, డ్యూటీలో ఉన్న డాక్టర్లు సెక్యూరిటీని పిలిపించి నన్ను బయటకి పంపడానికి ప్రయత్నించారని వనపర్తి పట్టణానికి చెందిన పోలిశెట్టి సురేష్ వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవుట్ పేషెంట్ ఓపి తీసుకొని రూమ్ నంబర్ 5 లోకి వెళ్లానని, నా ఆరోగ్యం గురించి వివరిస్తుండగా డాక్టర్లు నన్ను అవమానించి దురుసుగా ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై హైదరాబాద్ లోని హెల్త్ డిపార్ట్మెంట్ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేశానని చెప్పారు. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్లపై విచారణ చేయాలని, ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ల దగ్గర ఫిర్యాదుల బోర్డు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అనుసంధానం చేయాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నట్టు చెప్పారు. డాక్టర్లపై విచారణ చేసే బాధ్యత నిజాయితీ అధికారులకు అప్పగించాలని, వారానికి ఒకసారి ఆసుపత్రిని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేసి రోగులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బంగారం షాపులో మహిళల చోరీ



**పాలకుర్తి, జూలై 1 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని రజినీకర్ జూవెలర్స్ లో గుర్తు తెలియని నలుగురు మహిళలు సోమవారం మధ్యాహ్నం చోరీకి పాల్పడ్డారు. జ్యువెలర్స్ యజమాని వివరాల ప్రకారం నలుగురు మహిళలు షాపు లోకి వచ్చి మేము తొందరగా వెళ్లాలంటూ పట్టీలు చూపించమన్నారని తెలిపారు. పట్టీలను చూపిస్తుండగా. చూస్తూ చూస్తూ రెండు పట్టీలను తీసి వెనక ఉన్న మహిళకి ఇచ్చింది. ఆ మహిళ తన చీరలో దాచిపెట్టుకొని పరారయ్యారు. అనుమానంతో యజమాని సీసీటీవీలో చూడగా దొంగతనం బయట పడింది. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జ్ ఈవోగా బాధ్యతలు చేపట్టిన వినోద్ రెడ్డి.

**వేములవాడ, జులై 1 (నిఘా న్యూస్):**



## కారుతో ఢీ కొట్టి మహిళ హత్య



**ఉప్పల్, జూలై 1(నిఘా న్యూస్):** మహిళను ఓ వ్యక్తి కారుతో ఢీ కొట్టి హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రామంతాపూర్ శ్రీనగర్ కాలనీకి చెందిన పెన్నాం చంద్రమౌళి (47)అనే వ్యక్తి ఉప్పల్ నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఎస్ఎన్ఎస్ రియల్ ఎస్టేట్ డైరెక్టర్ గా ఆఫీస్ నడుపుతున్నాడు. అదే రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో రామంతపూర్ కు చెందిన కొమ్మవారి మంజుల (40)ఉద్యోగం చేస్తుంది. రియల్ ఎస్టేట్ డైరెక్టర్ చంద్రమౌళికి మంజులతో మూడేళ్ల నుంచి వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మూడు నెలల నుంచి మరో వ్యక్తితో సదరు మహిళ సన్నిహితంగా ఉందని చంద్రమౌళి అను మానం పెంచుకున్నాడు. అంతే కాకుండా మృతురాలు చంద్రమౌళి దగ్గర నుంచి రూ.28 లక్షలు తీసుకొని అడిగితే ఇవ్వడం లేదని తెలిసింది. దీంతో ఆమె మీద కక్ష పెంచుకొని మద్యం సేవించి ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఉప్పల్ భగయత్ కు తీసుకవచ్చి కారుతో ఢీ కొట్టి హత్య చేశాడు. నిందితుడు నేరుగా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. మృతురాలికి ఒక కొడుకు ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## హైదరాబాద్ లో నడి రోడ్లపై ప్రతికార హత్యలు

- వరుస హత్యలతో వణికి పోతున్న నగర జనం
- అందరూ చూస్తుండగా దారుణానికి ఒడిగడుతున్న దుండగులు
- పక్కా ప్రణాళికతోనే హత్యల పరంపర



**హైదరాబాద్?, జూలై 1(నిఘా న్యూస్):** గత కొద్దిరోజులుగా హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న వరుస హత్యలతో నగరవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా నడిరోడ్డుపై దుండగులు తమ ప్రత్యర్థులను కత్తులు, తల్వార్లతో నరికి చంపుతున్నారు. భూవివాదాలు, పాతకక్షలు, అక్రమ సంబధాలు, ఆర్థిక లావాదేవిలు, కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ హత్యలు జరుగుతున్నాయి. హత్యలు జరిగినప్పుడు నిందితులను అరెస్టు చేస్తున్న పోలీసులు తరువాత వారి కదలికలపై నిఘా పెట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో నిందితులు బెయిల్ పై జైలు నుండి విడుదలైన వెంటనే పథకం ప్రకారం తమ ప్రత్యర్థులను మట్టుబెడుతున్నారు. నగరంలో వరుస హత్యలు పరంపర కొనసాగుతున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లు విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పాతబస్తీలో ఒకేరోజు ఐదు హత్యలు జరగడం కలకలం సృష్టించింది. ఈ హత్యలను గమనిస్తే ఇవి క్షణికావేశంలో జరిగినవి కావని, దుండగులు పక్కా ప్రణాళికతో హత్యలకు స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. పాతబస్తీ శాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల పత్తర్ ప్రాంతంలో రౌడీ షీటర్ రఫిక్ బిన్ షీమ్లాన్, అదే పోలీస్ స్టేషన్ పరిధిలో వాజిద్ అనే వ్యక్తిని దుండగులు దారుణంగా తీశారు. ఫలక్ నుమా పోలీస్ స్టేషన్ పరిధిలోని చందులాల్ బారదారి ప్రాంతంలో ఫారుక్కుద్దిన్, ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుతుబుద్దీన్ అలియాస్ కుద్దుస్ అనే వ్యక్తిని దుండగులు కత్తులతో కిరాతకంగా హత్య చేశారు. తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలో రోజా అనే మహిళ హత్యకు గురైంది. ఈ ఐదు హత్యలు ఒకే రోజు జరగడంతో పాతబస్తీ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆ తర్వాత మూడు రోజులకు ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ అలీంను దుండగులు కిరాతకంగా హత్య చేశారు. తాజాగా శుక్రవారం అర్ధరాత్రి చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సయ్యద్ నజబ్ అలీ అనే రౌడీషీటర్ ను ప్రత్యర్థులు కత్తులతో పొడిచి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. మలక్ పేట్ మెట్రో స్టేషన్ మెట్లపై నజబ్ కూర్చుని ఫోన్ మాట్లాడుతున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన నలుగురు దుండగులు ఆయనపై కత్తులతో దాడి చేశారు. దాదాపు 30 కత్తిపోట్ల గురైన నజబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైతం హత్యలు పరపర కొనసాగుతుంది. మూడు కమిషనరేట్ల పరిధిలో ఒక జూన్ నెలలోనే 20కి పైగా హత్యలు జరగడంతో మహానగరవాసులను ఆందోళనకు గురిచేస్తుంది.

## ఆయుర్వేద ఆసుపత్రిలో...
## వైద్యం అందిస్తున్న అటెండర్


- ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**మోత్కూరు, జూలై 1(నిఘా న్యూస్):** మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాదాపు రోజుకు వంద మంది అవుట్ పెషేంట్లు వస్తుంటారని,పేరుకు ముగ్గురు డాక్టర్ లు ఉన్నా కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, ల్యాబ్ టేక్నీషియన్ లు ఇద్దరు ఉండాల్సి ఉన్నా, ఒక్కరు డిప్యూటేషన్ పై వెళ్లగా,ఉన్న ఒక్కరు కూడా తన సోంత ల్యాబ్ నడుపుతూ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాడని అన్నారు. పీ.హెచ్.సి పక్కన ఆయుర్వేద ఆసుపత్రి ఉన్నా డాక్టర్ డిప్యూటేషన్ పై వెళ్లి సంవత్సరం గడచినా పార్మసిస్ట్, అటెండర్ తోనే అరకొర వైద్యం అందిస్తున్నారని, మంచి నీటి వసతి లేదని, పెషేంట్ వేటింగ్ హాల్ సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మీటింగ్ హాలు నిర్మాణం సగంలోనే నిలిచి పోయిందని, బాత్ రూమ్‌లు, టాయిలెట్స్, నీటి వసతి లాంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఉన్న సమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముప్పై పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమిటి యాదయ్య, మెతుకు అంజయ్య, కొంపల్లి గంగయ్య, మాంద్రా చంద్రయ్య, కందుకూరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## భర్త పోటా..! గుండె పోటా..?

### అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



**పాలేరు, జూలై 1(నిఘా న్యూస్):** నేలకొండపల్లి మండలంలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందింది.ఫోన్ మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలింది. సదా శివ పురం, గ్రామానికి చెందిన విజయ ఆసుపత్రికి తరలిస్తుండగా గుండెపోటుతో మార్గ మధ్యం లోనే మృతి చెందిందని భర్త అవినాష్, చెపుతుంటే వరకట్నం వేధింపులకు గురిచేస్తూ తమ కుమార్తె విజయను అల్లుడే చంపాడంటున్నారు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు. తమ కుమార్తె మృతిపై విచారణ జరిపించాలని నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లుడు అవినాష్‌పై ఫిర్యాదు చేశారు. అత్త మామలు. పదేళ్ల క్రితం సూర్యాపేట జిల్లా మునగాల మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన విజయతో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామానికి చెందిన అవినాశ్‌కు వివాహం జరిగిందని,తమ కుమార్తె మృతికి అల్లుడు అవినాశ్ కారణమంటూ మృతురాలి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. అవినాష్ కుటుంబసభ్యులతో వాగ్వాదం జరగగా, ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు కలగజేసుకొని ఈ రోగాలను చెదరగొట్టినారు. మృతురాలి తరపు బంధువుల ఫిర్యాదు మేరకు అవినాష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నటు తెలిపారు. పోలీసులు పోస్టుమార్టం అనంతరం విజయ మృతికి గల కారణాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## కమిషన్ల కోసం... ప్రైవేటుకు పంపిస్తున్న ప్రభుత్వ డాక్టర్లు

- రిఫరల్ ఆసుపత్రిగా మారిన వనపర్తి దవాఖాన
- ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి
- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి



**వనపర్తి, జూన్ 1(నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో రోగులకు, ఔట్ పేషెంట్లకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. పట్టణ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి భవనం ఉన్న డాక్టర్ లేక పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పేరుకే వంద పడకల ఆసుపత్రి అని చిన్నచిన్న చికిత్సలు కూడా చేయకుండా వచ్చిన బాధితులను మహబూబ్ నగర్, హైదరాబాదుకు రెఫర్ చేస్తున్నారని, ఇది ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కాదు, రెఫర్ హాస్పిటల్ గా మారిందన్నారు. ఆసుపత్రిలో గైనకాలజీ, రేడియాలజీ, సీఎంఓ, కన్సల్టెన్సీ, జనరల్ మెడిసిన్ విభాగంలో డాక్టర్లు లేనందున రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. పేషెంట్లు, పేషెంట్లు బంధువులు కూర్చోవడానికి కనీసం కుర్చీలు, బెంచీలు, మంచినీరు తదితర సదుపాయాలు లేవన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం సీతారాములు బండారు కుమారస్వామి సుమిత్రమ్మ, ఓం ప్రకాష్ చారి రాయన్న సాగర్ బక్క శీను నరసింహ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధ్యయనం

- ఇతర రాష్ట్రాలకు బృందాలు
- ఇందిరమ్మ ఇండ్లకు సోలార్ తప్పనిసరి
- ఆవుటర్, రిజీనల్ రింగ్ రోడ్డు మధ్యన ఇండ్ల నిర్మాణంపై దృష్టి
- హౌజింగ్, రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ అధికారుల సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి, మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జులై 1(నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఇతర రాష్ట్రాలకు అధికారులను పంపించి అధ్యయనం చేయించి త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క హౌజింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హౌజింగ్, రెవెన్యూ, ఐ అండ్ పిఆర్ శాఖల అధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించారు. ఇతర రాష్ట్రాల్లో పేదలకు అక్కడి ప్రభుత్వాలు నిర్మిస్తున్న ఇండ్ల నమూనాలు, లబ్ధిదారుల ఎంపిక విధానం గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సూచించారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణ సమయంలో ఖచ్చితంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శర వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపత్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ ఇండ్ల నిర్మాణంపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయాల్సిన బాధ్యత హౌజింగ్ శాఖపై ఉందని గుర్తు చేశారు. ఎస్ ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన హౌజింగ్ బోర్డు ఇండ్ల ఏర్పాటుకు రెవెన్యూ శాఖ నుంచి భూమిని సేకరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం చేయడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఇండ్లు నిర్మాణం చేయడానికి కావాల్సిన భూమి కోసం హౌజింగ్ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం హౌజింగ్ శాఖ అధికారులు మూడు బృందాలుగా ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నట్టు అధికారులు డిప్యూటి సీఎంకు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రంలో చెన్నై, కర్ణాటకలో బెంగళూర్, మహారాష్ట్రలో ముంబాయి నగరాలకు హౌజింగ్ శాఖ అధికారులు వెళ్లి ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారులు ఎంపిక, లబ్ధిదారులకు ఉండాల్సిన అర్హత తదితర విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి వచ్చిన తరువాత ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని డిప్యూటి సీఎంకు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల గురించి ఆరా తీశారు. ఇప్పటి వరకు నిర్మాణమైన ఇండ్లు, ఇంక పూర్తి కావాల్సిన ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్ఎంసి పరిధిలో గత ప్రభుత్వం లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని 69 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసి 65 వేల ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిందని అధికారులు వివరించారు. మిగత ఇండ్ల నిర్మాణం ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. డిజిటల్ భూ సర్వే చేయడానికి నిధులను ఇవ్వాలని అధికారులు డిప్యూటి సీఎంను కోరారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ సుల్తానియా నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com